ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 14, 2011

13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- III సంబరు -- 5

శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 23

MONDAY, THE 14th MARCH, 2011

13 L.A. VII SESSION, VOL—III No. - 5

23 - Phalgun, 1932 - S.E.

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

ఉప సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
కార్యదర్శి	:	శ్రీ ఎస్. రాజ సదారాం
అదనపు కార్యదర్శి	:	శ్రీ ఎం.వి.వి.సత్యానందం
ఉప కార్యదర్శులు	:	శ్రీ డి. నర్సింహులు శ్రీ కె. సుభాష్ చంద్రబోసు శ్రీమతి వి.గిరిజాసుందరి శ్రీ కె. సత్యనారాయణ రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ శ్రీ జి. వెంకటకృష్ణ శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీమతి వై. వెంకట రమణమ్మ శ్రీ వి. నరసింహాచార్యులు శ్రీమతి బి. నర్సమ్మ శ్రీమతి టి. సుశీల శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు శ్రీ జె. రామలింగేశ్వర రావు శ్రీ ఎల్. తిరుమల రావు శ్రీ కె. వెంకటేశ్వర రావు శ్రీ హెచ్. ఎ. షఫీ శ్రీ ఎం. విజయ రాజు శ్రీ వి. రమేష్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ ఎస్. రామ నరసింహం

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(13వ శాసన సభ)

(7వ సమావేశం : పదిహేడవ రోజు)

సోమవారం, మార్చి 14, 2011

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమం
   వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రకటనలు
   1. ఆర్.ఐ.ఎఫ్.డి. గుర్తింపు కార్డుల జారీ గురించి
   2. కామన్‌వెల్త్ దినోత్సవ సందర్భంగా మహిళలను సన్మానించడం గురించి
4. 2011–2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు
5. సభా కార్యక్రమం
   కోత తీర్మానాలు
6. సభా కార్యక్రమం
   ప్రశ్న నెం.25 (3780) కొనసాగింపు
7. సభా కార్యక్రమం
   ప్రశ్న నెం.25 (3780) కొనసాగింపు

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

....

సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: I am in receipt of Adjournment Motions.

Adjournment Motion given notice of by Sri D. Narendra Kumar garu and others regarding the hardships being faced by the public due to alleged irregular power-cut in the State is disallowed.

Adjournment Motion given notice of by Sri K. Shambasiva Rao garu and others regarding to the need to take All Party Delegation to Delhi regarding the categorization of SCs is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to request the Union Government to take action on the Usha Mehra Commission Report is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Rangareddy garu regarding the need to supply 9 Hours of power during Rabi Season is also disallowed.

Let us now move into Question Hour.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) (మైక్ లేకుండా) : రాష్ట్రంలో పవర్ కట్ ఉంది. మంత్రి గారు పవర్ కట్ లేదని మొన్న చెప్పారు. ఊళ్లల్లో విపరీతంగా కరెంట్ తీసేస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. కరెంట్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

(అంతరాయం)

రైతులకు ఏడు గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. కానీ ఇవ్వడం లేదు. పంటలు ఎండిపోతున్నాయి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) (మైక్ లేకుండా) : అధ్యక్షా, రైతులకు ఏడు గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. కానీ ఇవ్వడం లేదు. పంటలు ఎండిపోతున్నాయి. గ్రామాలకు తమరు ఒక పర్యాయం వెళ్లి చూసి రండి. తెలుస్తుంది.

MR.DEPUTY SPEAKER : Adjournment Motions are disallowed. డిమాండ్స్‌లో మీరు చర్చించండి. మీకు ఉన్న సమయాన్ని వినియోగించుకోండి. We will take up Demands today. You can then talk.

(అంతరాయం)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మైక్ లేకుండా) : అధ్యక్షా, ఏడు గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పి, ఏడు పర్యాయాలు విద్యుత్ సరఫరా చేసే పరిస్థితి గ్రామాల్లో ఉంది. మీరు మీ అధికారులను పంపించి చూడండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రంగారెడ్డి గారు, మీరు వ్యక్తపరిచే అభిప్రాయాలు, సూచనలను డిమాండ్స్‌పై చర్చలో ప్రస్తావించండి. అలా ప్రస్తావించడానికి అవకాశం ఉంది కదా. డిమాండ్స్ సందర్భంలో మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి :డిబేట్స్ చర్చకు వస్తాయా?

(అంతరాయం)

MR.DY.SPAKER: Definitely they will come up. డిమాండ్స్ తప్పక చర్చకు వస్తాయి. మీరు మాట్లాడ వచ్చు. We have new set of Demands moving today.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, తమరు అనుమతిస్తే క్వశ్చన్ అవర్ పూర్తి అయిన తరువాత ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. మీరు అనుమతి ఇస్తే ఏ సమయంలో అయినా after the Question Hour definitely on Power Supply.

MR.DEPUTY SPAKER: We will take up.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

హైద్రాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు

ప్రశ్న నెం. 21 (3603)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (ఎల్.బి. నగర్)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) హైదరాబాదులోని మెట్రో రైలు ప్రాజెక్టును కొనసాగించడానికి వీలుగా ప్రభుత్వం ఇటీవల ఒక నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఏ ఏజెన్సీకి మెట్రో రైలు ప్రాజెక్టును అప్పగించడమవుతున్నది? సదరు ప్రాజెక్టు పూర్తి అయ్యే తేదీతో పాటు అంచనా వ్యయమెంత ?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం.మహీధర్‌రెడ్డి):

అ) అవునండి

ఆ) ఈ ప్రాజెక్టును బహిరంగ పోటీ బిడ్డింగు ద్వారా మెసర్స్ లారెన్స్ అండ్ టుబ్రో లిమిటెడ్‌కు అప్పగించడమయింది. 2010 సెప్టెంబరు 4వ తేదీన రాయితీ ఒప్పందాన్ని కుదర్చుకోవడమయింది. ఎల్ అండ్ టి ఏర్పాటు చేసిన మెసర్స్ ఎల్ అండ్ టి మెట్రో రైలు (హైదరాబాద్) లిమిటెడ్, స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పిపి) ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్య (పిపిపి) విధానంలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తుంది. మెట్రో రైలు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.12,132 కోట్లు. సదరు ప్రాజెక్టును ఆర్థిక ముగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల లోపల పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానం చెపుతూ, ఐదు సంవత్సరాల లోపు దీన్ని పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఆదిలోనే చాలా సమస్యలు వచ్చాయని పేపర్స్‌లో కూడా రావడం జరిగింది. కొన్ని చోట్ల ల్యాండ్ అక్విజిషన్, అలైన్‌మెంట్‌కి సంబంధించి మార్పులు చేయడం వల్ల స్థానికంగా ఉన్న ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిందని తెలిసింది. కొంత మంది కోర్టుకి వెళ్లిన మాట వాస్తవమేనా? హైదరాబాద్ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టుని గతంలో ఇస్తే, కనీసం ఒక్క అడుగైనా ముందుకు వేయకుండా ఆగిపోయిన పరిస్థితిని చూశాం. కొత్తగా ఎల్ అండ్ టి వారికిచ్చినా కూడా, ల్యాండ్ అక్విజిషన్ తదితర విషయాలపై గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకొని చేయాలి. గతంలో విలువైన భూములు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఇవ్వాలని నిర్ణయించారు. అదే విధంగా నేడు ఈ ప్రాజెక్టు క్రింద ఎంత విలువైన భూములను, ఎంత ఎక్స్‌టెంట్‌మేరకు ప్రభుత్వం ఇవ్వాలని అనుకొంటోంది? ప్రజలు ఈ అలైన్‌మెంట్ గురించి కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసిన మాట వాస్తవమేనా? దాన్ని గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. మహీధర్‌రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు, ఇబ్బందులు ఎక్కడా రాలేదు. పనులు ఆగిపోయే విధంగా ఎక్కడా లేదు. అలైన్‌మెంట్ మార్పు ఎక్కడా ఇంత వరకు జరగలేదు. ఒరిజినల్ ప్లాన్ ప్రకారం, అగ్రిమెంట్ ప్రకారం ఈ అలైన్‌మెంట్ ఉంది. ఎక్కడా మార్పులు చేయలేదు. దీనిపైన ఎవరూ కోర్టుకి వెళ్లలేదు. 269 ఎకరాలు ఈ ప్రాజెక్టుకి ఇవ్వాలి. ఇది వారు అడిగిన ప్రశ్నకు సమాధానం. ఇది ఐదు సంవత్సరాల కాల పరిమితి అనేది మేము నిర్ణయించుకొన్నది అయినప్పటికీ కూడా ప్రభుత్వం ఎల్ అండ్ టి వారిని ఇంకా త్వరితగతిన పూర్తి చేయడానికి అనేక పర్యాయాలు చర్చించి, అనుకొన్న సమయం కంటే కూడా త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాం.

ఉ.9.10

దీనికి అనుగుణంగా వారికి కావలసిన భూములు గానీ, ఇతరత్రా గానీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం శతవిధాల, అన్ని రకాలుగా సహకరిస్తూ ముందుకు పోతోంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.12132 కోట్లని మంత్రి గారు చెప్పారు. దీంట్లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదైనా గ్రాంటు వస్తోందా? మీరు ఇచ్చే స్థలాలలో పురాతన కట్టడాలను ఏవేవి గుర్తించారు? గతంలో ఢిల్లీ మెట్రో రైలు ప్రాజెక్టుకు చెందిన శ్రీధరన్ నుంచి గానీ, ఇతరత్రా గానీ చాలా పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఏ

విధంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకపోతున్నారు? భవిష్యత్తులో విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టును టేకప్ చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

MR. DEPUTY SPEAKER: This is what I don't appreciate. The issue is specifically on Hyderabad Metro Rail Project. You want to go into Visakhpatnam.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టు వద్దా సార్?

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా, మంత్రి గారిని కోరుతున్న దేమంటే, సుల్తాన్‌బజార్ ప్రాంతంలో అక్కడ వున్న వారందరూ కూడా తీవ్రమైన ఆందోళన చేస్తున్నట్లుగా మేము పత్రికలలో చూశాం, ఆ విషయం మంత్రి గారి దృష్టికి వచ్చిందా లేదా? తెలియజేయాలని కోరుతున్నాను. ఈ మెట్రో రైల్ ప్రాజెక్టుకు 269 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వబోతున్నట్లుగా మంత్రి గారు చెబుతున్నారు . ఈ 269 ఎకరాలన్నది కేవలం మెట్రో రైలుకు సంబంధించిన రైల్వే స్టేషన్ల నిర్మాణానికేనా లేక ఇతరత్రా వాణిజ్యపరమైన నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వ ఏవైనా అనుమతులు ఇచ్చిందా? ఇస్తే ఏ మేరకు ఏ ప్రాతిపదికన ఇచ్చారో చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం)ః స్పీకర్ సార్, దేశంలో హైదరాబాదు ఒక ముఖ్య నగరం . ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాదు తర్వాత విశాఖపట్నం చాలా పెద్ద నగరం కాబోతోంది. ఇప్పటికే సుమారుగా అక్కడ 20 లక్షల నుంచి 25 లక్షల జనాభా వుంది. రానున్న కాలంలో 50 లక్షల జనాభా కావడానికి ఆస్కారం వుంది, కోస్టల్ కారిడార్ వల్ల గానీ ఇతరత్రా కారణాల వల్ల గానీ . విశాఖపట్నం చాలా ముఖ్య నగరం ఆంధ్రప్రదేశ్‌కు, అలాగే దేశంలో కూడా . అక్కడి ప్రజలు ట్రాఫిక్‌తో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఖచ్చితంగా విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టు కావాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు దేశంలోని ముఖ్యమంత్రుల్లో యువకులు, మంచి వయసులో వున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం ముఖ్యమైన నగరం కాబట్టి అక్కడ మెట్రో రైలు ప్రాజెక్టును టేకప్ చేయాలని కోరుతున్నాను, ఎప్పటిలోగా ప్రారంభిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సార్, ఈ మెట్రో రైలు మన హైదరాబాదు నగరంలో వస్తుందని 20 సంవత్సరాల నుంచి ప్రచారంలో వుంది. అందరూ అనుకుంటున్నారు, కానీ ఏదో ఒక ఆటంకం పేరుతో ఆ పనులు జరగకుండా ఆగిపోతున్నాయి. గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ – రూ.12132 కోట్ల అంచనా వ్యయంతో 5 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అంటున్నారు. ఈ 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామనే ఖచ్చితమైన నమ్మకం మీకుందా? చిత్తశుద్ధితో దీన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పోతున్నారా? ఇప్పటికే చాలా అనుమానాలున్నాయి, ఎందుకంటే ఎప్పుడూ ఇదే చెబుతున్నారు . ఏదో రకమైన అడ్డంకులు, కారణాల చేత వాయిదాలు వేస్తూ రావడం జరిగింది. ఈ 5 సంవత్సరాలలో ఒక ప్రణాళికాబద్ధంగా, చిత్తశుద్ధితో పూర్తి చేయడానికి కావలసిన ఒక నిర్దిష్టమైన కార్యక్రమంతో ముందుకు పోతున్నారా లేదా అనే అనుమానం మాకుంది, ప్రజలకు కూడా వుంది. దయచేసి ఒకసారి క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రాజేందర్ (మలాజ్‌గిరి) ः అధ్యక్షా, ఈ మెట్రో రైలు ప్రాజెక్టు క్రింద గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఉన్నటువంటి మా మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాలకు మెట్రో రైల్ లైన్లు వున్నాయా? వుంటే ఏ విధంగా ఎలా వున్నాయో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. మహీధర్ రెడ్డిः అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉమామహేశ్వరరావు గారు, నరేంద్ర కుమార్ గారు, జూలకంటి రంగారెడ్డి గారు, రాజేందర్ గారు ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ ప్రశ్నలు అడిగారు. నరేంద్రకుమార్‌గారు మాట్లాడుతూ – సుల్తాన్ బజారు ప్రాంతంలో దీనికి సంబంధించి ఏవైనా ఇబ్బందులున్నాయా అని స్పెసిఫిక్‌గా అడిగారు. సుల్తాన్ బజారులో కేవలం 500 మీటర్ల దూరం వరకు ఒక చిన్న సమస్య వస్తోంది, దీనికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఆ బజారుకు సంబంధించి మాస్టర్ ప్లాన్‌లో 100 ఫీట్ల క్రింద అప్రూవల్ అయింది. కానీ ఇంత వరకు ఎప్పుడూ కూడా ఆ బజారు వైడెనింగ్ జరిగిన దాఖలాలు లేవు. దీనికి సంబంధించి అక్కడ వున్న వారందరితో మాట్లాడి, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నాం . ఈ ప్రాజెక్టు క్రింద యల్ అండ్ టి వాళ్లకు ఇస్తున్న 269 ఎకరాల భూమి అమ్ముకోవడానికి ఇస్తున్న భూమి కాదు. ఇది కేవలం స్టేషన్లు, డిపోల నిర్మాణం కోసం ఇస్తున్నాం, ఆ స్థలాలలో డిపోలు నిర్మాణం చేసిన చోట్ల వారు ఏదైనా రెంట్‌కు ఇవ్వడానికి ఆస్కారం వుందే గానీ ఆ భూమి మీద వారికి ఎలాంటి హక్కును ధారాదత్తం చేయడం లేదు, అమ్ముకోవడానికి హక్కు లేదని స్పష్టం చేస్తున్నాం . ఈ సుల్తాన్ బజారు ఏరియాలో ఎవరైతే ప్రభుత్వానికి సహకరించి ముందుకు వస్తున్నారో, అక్కడ వ్యాపారస్తులు ఎవరైతే రెంట్‌కు వుండి ప్రభుత్వానికి సహకరించడానికి ముందుకు వస్తున్నారో, వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా, ఆ బిడ్‌లో వర్క్ మొదలై వారిని వెకేట్ చేయించే కార్యక్రమం మొదలైనప్పుడు, చర్చలు జరిగిన తర్వాత వారికి ఖచ్చితంగా ఉపాధి చూపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. విశాఖపట్నానికి సంబంధించి ప్రస్తుతం ఆ రకమైన ఆలోచనేమీ లేదు. సభ్యులు లేవనెత్తిన విషయం ఇప్పుడే ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. విశాఖపట్నంలో ముందు బిఆర్‌టియస్ సిస్టంను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్యోద్దేశం . ఎందుకంటే విశాఖపట్నంలో అనేక దఫాలుగా పలు రోడ్లను మాస్టర్ ప్లానుకు అనుగుణంగా మనం విశాలంగా తీర్చిదిద్దడం జరిగింది. భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని అప్పుడు దాని గురించి ఆలోచించడం జరుగుతుంది.

ఈ ప్రాజెక్టు ఐదు సంవత్సరాలలో పూర్తి అవుతుందా అని పెద్దలు రంగారెడ్డి గారు సందేహాన్ని వెలిబుచ్చారు. ఇది పూర్తవుతుందని, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి రుజువు ఏమంటే – ఫైనాన్షియల్ క్లోజర్ మార్చి 31కి అవుతుందని మనం అనుకుంటే, అంతకంటె చాలా ముందుగా దీన్ని క్లియర్ చేసుకోవడం జరిగింది. ఇదెవ్వరూ కూడా ఊహించనిది. ఇంత త్వరితగతిన ఫైనాన్షియల్ క్లోజర్ కంప్లీట్ అవుతుందని ఎవ్వరూ ఊహించలేదు. కానీ ఇది కంప్లీట్ చేసుకున్నాం . అన్ని రకాలుగా ఈ ప్రాజెక్టు ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం కట్టుబడి వుంది. సభ్యులు దేవినేని ఉమామహేశ్వరరావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమంటే – సెంట్రల్ నుంచి viability grant fund క్రింద ఈ ప్రాజెక్టుకు రూ.1458 కోట్లు రావడం జరుగుతోంది, ఇది ప్రాజెక్టు కాస్ట్‌లో 12 శాతం . లోయస్ట్ కోట్ చేశారు కాబట్టి ఈ ప్రాజెక్టు పనులను మనం యల్ అండ్ టి వాళ్లకు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు రూ.1980 కోట్ల అంచనా వ్యయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఖర్చు పెట్టాలనే నిర్ధారణకు రావడం జరిగింది.

ప్రభుత్వ శాఖలలో చేనేత వస్త్రాల వాడకం

ప్రశ్న నెం. 22 (3648)

Sarvasri Rajender , G. Kishan Reddy (Amberpet)and E. Lakshmi Narayana (Nizamabad urban) - Will the Minister for Handlooms and Textiles be pleased to state:

(a) the steps being taken by the Government to provide mandays to handllom weavers in the State;
(b) whether it is a fact that the usage of handloom cloth is being reduced in Government Organizations due to involvement of middlemen; and
(c) if so, the steps to be taken by the Government to increase the usage of handloom cloth in various Government Departments?

MINISTER FOR HANDLOOMS & TEXTILES (Dr. P. SHANKAR RAO):

(a) The Government have issued orders directing all the Departments to place their cloth requirements to APCO to ensure continuous employment/mandays to handloom weavers in the State.

(b) No Sir.
(c) Does not arise.

శ్రీ ఎ.రాజేందర్ : అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో చేనేత రంగంలో ఉన్న చేనేత కార్మికులు చాలా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వారికి మొన్న బడ్జెటులో ఇచ్చినటుపంటి రుణ మాఫీలో ఎన్ని కోట్లు కేటాయించారు, అందులో ఎంత రిలీజ్ చేశారు? వారికి పెన్షన్లు నెలా నెలా రావడం లేదు. అది కూడా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. చేనేత రంగానికి విరివిగా రాయితీలు ఇచ్చి, ఆ రంగంలో వున్న కార్మికులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం మీద వుంది. వారికి పని దినాలు ఇవ్వకుండా, ఇప్పటికీ వారిని బాండెడ్ లేబర్‌గా ఒకటి రెండు రోజులు పని చేయించుకుని పంపించేయడం జరుగుతోంది. ఆ విధంగా గాకుండా రోజూ వారికి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? దళారీ వ్యవస్థను రూపుమాపి, స్కూల్స్ గానీ హాస్టల్స్‌కు సంబంధించిన ఆర్డర్స్‌ను ప్రభుత్వపరంగా ఆప్కోకు గాని, చేనేత రంగానికి గానీ ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయకుండా ఇతర రాష్ట్రాలకు ఆర్డర్లు ఇచ్చి అక్కడి నుంచి తెప్పించి ప్రభుత్వ తరపున అప్పటికప్పుడు స్కూల్స్‌కు, హాస్టల్స్‌కు ఇస్తున్నారు.

ఉ.9.20,

ఆ విధంగా చేనేత రంగం వారిని ఆదుకుంటే బాగుంటుంది. ఆప్కో సంస్థకు వివిధ సంస్థల నుండి బకాయిలున్నాయి. వాటిని చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. చేనేత కార్మికులు చాలామంది గుజారాత్, మహారాష్ట్ర, తమిళనాడుకు వలస వెళుతున్నారు. అక్కడ వారు శ్రమ దోపిడికి గురవుతున్నారు. వారు వలస వెళ్లకుండా ఇక్కడే ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వారికి పెన్షన్ సకాలంలో చెల్లించాలని, పెన్షన్‌ను పెంచాలని కోరుతున్నాను. రాబోయే రోజులలో ప్రభుత్వం తరపున హాస్టల్సుకు దుప్పట్లు, స్కూల్ డ్రెస్‌ల ఆర్డర్స్ దళారీ వ్యవస్థ ద్వారా కాకుండా మన చేనేత రంగం వారికి డైరెక్ట్‌గా ఇప్పిస్తే బాగుంటుంది. దీనికి సరైన వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: As regards subsidies, we have a different question. I think, in depth the Minister will give answer. Now, I have to give opportunity for a couple of supplementaries.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (నగరి)ః అధ్యక్షా, 2009-10లో చేనేత కార్మికులకు, పవర్‌లూమ్ కార్మికులకు రుణ మాఫీ చేస్తామని రూ.314 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. 2010-11లో కూడా ప్రవేశపెట్టారు. ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయింది. ఇప్పటి వరకు రుణమాఫీ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఆత్మహత్యలు తగ్గలేదు. రెండున్నర వేల మంది పవర్‌లూమ్, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కేంద్రమంత్రి దయానిధిమారన్ గారు నూలు సబ్సిడీ 50 శాతం, ఇంపోర్ట్ సిల్క్ అంతా వాళ్ల రాష్ట్రానికే తీసుకువెళుతున్నారు. మన రాష్ట్రం అందులో విఫలం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ మీద నూలు, కలర్స్ ఇవ్వడానికి నిధులు ఇస్తుంది. కాని మనం అందులో ఘోరంగా విఫలమవుతున్నాము. పవర్‌లూమ్ మగ్గాలకు పవర్ సబ్సిడీ ఇస్తున్నామని అప్పటి ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. మధ్యలో రెండు సంవత్సరాలు నిలిపివేశారు. తాను ఆ సబ్సిడీని ఎక్స్‌టెండ్ చేస్తున్నానని కిరణ్ కుమార్ రెడ్డి గారు అన్నారు. చాలా సంతోషం . ఫ్యూయల్ సర్‌ఛార్జ్ అడ్జస్ట్‌మెంట్ అని అన్నారు. రూ.1000లు ఉంటే రూ.1000లు వసూలు చేస్తున్నారు. 2008-09లో వసూలు చేయమని అన్నారు. కాని 2010-11లో వసూలు చేస్తున్నారు. దాని గురించి యాజిటేషన్ చేస్తున్నారు. 40వేల మంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఇంకా 50 వేల మంది పవర్‌లూమ్ కార్మికులున్నారు. మంత్రి గారు మాట్లాడుతూ తనకు పర్మిషన్ ఇస్తే జగన్మోహన్‌రెడ్డి గారిని పది రోజులలో కాంగ్రెస్ పార్టీలో కలిపేస్తానని అంటారు, ఆయన లక్షల కోట్లు తిన్నాడు కాని మంత్రి గారు చేనేత రంగం మీద దృష్టి పెడితే బాగుంటుంది. ఆత్మహత్యలు గురించి అడిగితే స్టేట్‌మెంట్ అంటారు. ఆ విషయం తప్ప మంత్రిగారు అన్నీ చెబుతారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ఃదటీజ్ నాట్ కరెక్ట్. చేనేత కార్మికుల సబ్సిడీ విషయం మీద మాట్లాడుతూ ఎటో తీసుకువెళుతున్నారు.

శ్రీ జూలకంటి రంగారెడ్డిఃమన రాష్ట్రంలో చేనేత రంగం మీద ఆధారపడ్డవారు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిలో చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత రెండు సంవత్సరాలలో వారికి ఇస్తామన్న సబ్సిడీ ఖర్చు చేయకుండా , దానిని మరల బడ్జెట్‌లో చూపించడం జరుగుతుంది. నూలు ధరలు, రంగుల ధరలు బాగా పెరిగాయి. వాళ్లు తయారు చేసిన బట్టలకు పోటీ ప్రపంచంలో సేల్స్ కాని పరిస్థితి ఏర్పడింది. వారికి చేయూత ఇచ్చే విషయంలో ప్రభుత్వం విఫలం అయింది. దాని కోసం ప్రత్యేక ప్రణాళిక తీసుకోవాలి. చేనేత దుప్పట్లు, దుస్తులు వాడడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తే వారికి పని కల్పించినట్లు అవుతుంది. ఆ దుస్తులను, పెద్ద పెద్ద పట్టణాలలో మాల్స్ ఏర్పాటు చేసి మార్కెట్ సౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. సబ్సిడీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వాళ్లు ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ తయారు చేస్తున్నారు. మన రాష్ట్రంలో తయారు చేసిన వాటికి అవార్డు కూడా వచ్చాయి. ఎక్స్‌పోర్ట్ అవకాశం కల్పించాలి. కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు పెట్టాలి. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోకుండా , వారి కాళ్ల మీద వాళ్లు నిలబడి జీవనం సాగించే విధంగా చర్యలు తీసుకోవాలి. వారిని అన్ని విధాల ఆదుకోవాలి.

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్ (పిఠాపురం)ః తూర్పుగోదావరి జిల్లాలో చాలామంది చేనేత కార్మికులున్నారు. నా నియోజక వర్గంలో పేటెంట్ హక్కు ఉంది. ఇతర దేశాలలో కూడా ఉప్పాడ, పెద్దాపురం

వస్త్రాలు చాలా ఫేమస్ అయ్యాయి. అవన్నీ నా నియోజక వర్గంలో ఉన్నాయి. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్న వారికి సుమారు రూ.300 కోట్లు రుణ మాఫీ చేసి, వారిని ఆదుకోవడానికి ఒక కార్యక్రమం తీసుకున్నారు. వారి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. చిన్న చిన్న కార్మికులు రుణమాఫీ పథకం వర్తించక రుణ గ్రహీతలుగా మిగిలిపోతున్నారు. వారందరూ కూడా రుణ మాఫీ పథకంలోకి వచ్చే విధంగా చేయాలి. హాస్టల్సుకు దుప్పట్లు, వస్త్రాలు అన్నీ చేనేత రంగం ద్వారా ఇప్పిస్తే బాగుంటుంది. చీర, ధోవతి పథకం పెడితే బాగుంటుంది. మరమగ్గాలు వచ్చిన తరువాత పెద్ద పెద్ద వాళ్లకు ఫరవాలేదు. కాని చిన్న చిన్న వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. వారి జీవనం దుర్భరమైంది. ఆ పథకాలు ప్రవేశపెడితే చిన్న చిన్న కార్మికులకు జీవన భృతి కల్పించినట్లు అవుతుంది. వారికి పెన్షన్ పెంచే ఏర్పాట్లు చేస్తున్నారా? చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు రాక, పెన్షన్ రాక , కార్డులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న పిల్లల నుండి ముసలి వాళ్ల వారకు ఈ వృత్తి మీదనే ఆధారపడి జీవనం గడుపుతున్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ జి. బాబురావు (పాయకరావుపేట ఎస్.సి.)ః చాలామంది గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ రోజు చేనేత రంగం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నది. చేనేత రంగానికి ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా మనం ఈ రోజు వరకు చేసింది చాలా తక్కువ. సుమారు 80 లక్షల మంది చేనేత కార్మికులున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వారిని బాగుచేయాలి. చిన్న చిన్న ఇళ్లలో పెట్టిన వారికి టెక్నాలజీ సదుపాయం ఇవ్వడం లేదు. విశాఖ పట్టణం జిల్లాలో బ్రహ్మాండమైన అవకాశాలున్నాయి. టెక్స్‌టైల్స్ పార్క్ ద్వారా చాలామందికి ఉపాధి వస్తుంది. కాని మన భారత ప్రభుత్వం నుండి టెక్స్‌టైల్స్ పార్క్ ద్వారా బ్రహ్మాండమైన పథకాలు తీసుకురావడానికి మంత్రి గారు చేనేత రంగం మీద ప్రత్యేక శ్రద్ధపెట్టి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డవారిని ఆదుకోవాలి. నా నియోజక వర్గంలో మొన్న వచ్చిన వర్షాల వల్ల వేలమంది నష్టపోయారు. వారికి ఇంత వరకు పరిహారం ఇవ్వలేదు. దానిని పరిశీలించి వారికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. శేషారెడ్డి (అనపర్తి)ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో చాలామంది చేనేత కార్మికులున్నారు. వారి పద్ధతులలో పని చేస్తే రోజుకు రూ.100 లు వస్తుంది. ఉప్పాడ, జాంధాని చీరలు నేస్తే ఒక్కో వ్యక్తికి రూ.10వేలు ఆదాయం వస్తుంది. ప్రభుత్వం అటువంటి చీరలు నేయడానికి ట్రెయినింగ్ ఇప్పించినట్లయితే వారికి మంచి ఆదాయం వస్తుంది. నేను ఈ మధ్య పిఠిడీ వెళ్లినప్పుడు షాపింగ్ చేశాను. అక్కడ ఉప్పాడ చీరలు చాలా ఫేమస్ అని చాలా గొప్పగా చెబుతున్నారు. దానిలో రూ.లక్ష రూపాయలు చీరలు కూడా ఉన్నాయి. మన అసెంబ్లీ మహిళా శాసన సభ్యులకు కూడా చాలామందికి ఆ చీరల గురించి చెప్పి వాటిని ఇప్పించాను. వారు లక్ష రూపాయలు చీరలు కొనే అవకాశం ఉంది. జాంధానికి సంబంధించి మనకు పేటెంట్ హక్కు ఉంది. ఆ చీరల ట్రెయినింగ్ ఇప్పించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నారు. ఇతర రాష్ట్రాలలో, విదేశాలలో దీనికి మంచి ఆదాయం వస్తుంది.

శ్రీ జోగి రమేష్ (పెడన)ః అధ్యక్షా, గత సంవత్సరం, ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల చేనేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నా నియోజక వర్గంలో 20 వేలమంది పైగా చేనేత కార్మికులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకుంటామని ముందుకు వచ్చింది. వారు నేసే వస్త్రాలు అన్ని శాఖల ద్వారా కొనిపించినట్లయితే, వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుంది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు నా నియోజక వర్గంలో చేనేత కార్మికుల కోసం టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని ఫిబ్రవరి 3 వ తేదిన ప్రకటించారు. దానిని త్వరలో ప్రారంభించాలని కోరుతున్నాను.

డా. పి.శంకర్‌రావు ఃఅధ్యక్షా, రాజేందర్ గారు, గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు, రంగారెడ్డి గారు, వంగా గీత గారు, జోగి రమేష్ గారు, శేషాద్రి గారు, బాబురావు గారు చాలా ప్రశ్నలు అడిగారు. మన రాష్ట్రంలో నాలుగున్నర లక్షల చేనేత కుటుంబాలున్నాయి. ముఖ్యమంత్రి గారు, మేము ఎఐసిసి మీటింగుకు వెళ్లినప్పుడు సోనియాగాంధీ గారిని కలిసినప్పుడు చేనేత కార్మికుల ఆత్మహత్యల విషయంలో మానవతా దృక్పథంతో వారికి చేయూతనివ్వాలని అడుగగా ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలుపుతాను.

(ఈ దశలో సోనియాగాంధీగారి పేరు చెప్పవచ్చా అని గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు అన్నారు.)

దయచేసి వినండి. వారు హిస్టారిక్ ప్యాకేజ్ తీసుకున్నారని చెబుతున్నాను. చెప్పాలా, వద్దా? ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గారు దీనిని బాగా మెచ్చుకున్నారు. ఆత్మహత్యలు మొదలైంది మీ ప్రభుత్వంలోనే అనే విషయం మరచిపోకూడదు. ముఖ్యమంత్రి గారు జనవరి 27న జిఒ ద్వారా ప్రభుత్వానికి చెందిన అన్ని శాఖల ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 365 రోజులు వారికి పని కల్పించే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ , సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, బిసి వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా, గురుకుల, పోలీస్, టిటిడి , జిహెచ్ఎమ్‌సి మొదలైన శాఖల ద్వారా కొనుగోలు చేసే విధంగా రూ.300 కోట్లు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. అవన్నీ 177 సంఘాల ద్వారా వీవర్స్ సొసైటీల ద్వారా ఇచ్చాము. మధ్యదళారులు లేకుండా చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో మధ్య దళారులున్నారు కాని మా ప్రభుత్వంలో లేరు. రూ. 109.27 కోట్లు రుణ మాఫీ క్రింద జిఒ ఇచ్చారు. ఈ బడ్జెట్‌లో రూ. 200 కోట్లు పెట్టారు. అర్హత ఉన్న వారికి రాకుంటే మా దృష్టికి తెచ్చినట్లయితే శాంక్షన్ చేస్తాము. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుంది. రాజేందర్ గారు మాట్లాడుతూ తమిళనాడుకు ఆర్డర్సు ఇచ్చారని అన్నారు. సమాచారం ఉంటే తెలపండి. తమిళనాడుకు, తెలుగునాడుకు కాదు. మేము రాష్ట్ర ప్రజలకు ఉపయోగం వచ్చే విధంగా, వీవర్సు సమస్యలు పరిష్కారం జరిగే విధంగా హిస్టారిక్ డెసెషన్ తీసుకున్నాము. గతంలో ఏమి చేశారు?, ఎప్పుడైన రుణ మాఫీ చేశారా?

(ఈ దశలో ఆ మాటలు చెప్పింది మీ కాంగ్రెస్ శాసన సభ్యుడేనని గాలి ముద్దుకృష్ణమ నాయుడు అన్నారు.)

మేము ట్రాన్స్‌పరెంట్‌గా పని చేస్తున్నాము. గాలి గారికి ఎప్పుడూ ఏదైనా మాట్లాడకుండా నడవదు. ఆయన నాకు మంచి స్నేహితుడు. అందరికీ తెలవాలని మాట్లాడుతాడు.

(ఈ దశలో ఆ విధంగా నేను మాట్లాడుతానా, ఆయన మాట్లాడుతాడా అని శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు అన్నారు.)

సమాచారం ఉంటే తెలుపమని అడుగుతున్నాను. అందరికీ మంచి చేయాలనే ఉద్దేశ్యముతో సలహాలు ఇవ్వండి. క్రిటిసిజమ్ చేయకండి. ఎలక్షన్లు లేవు. సమయంలో మాట్లాడండి. మా ప్రభుత్వం మానవతా దృక్పథంతో పని చేస్తుంది. ఇంకా మంచి చేయడానికి సలహాలు ఇవ్వాలి . అవునా, కాదా.

ఉ.9.40

అదే విధంగా 52 క్లస్టర్స్ ద్వారా వీవర్స్‌కి ఉపాధి కల్పించడం జరుగుతుంది. 262 గ్రూపులను బ్యాంకుల ద్వారా లింకప్ చేయడం జరిగింది. బయర్స్, సెల్లర్స్ మీటింగ్స్‌ని పెట్టడం జరిగింది. వీటి గురించి టీవీల ద్వారా పబ్లిసిటీ ఇవ్వడం జరుగుతుంది. సంవత్సరం పొడుగునా ఎగ్జిబిషన్స్ కండక్ట్ చేస్తున్నాము. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నడూ ఇంత మంచి నిర్ణయాలు తీసుకోలేదని ప్రజలు చెబుతున్నారు, మేము కాదు. నేషనల్ లెవల్ ఎగ్జిబిషన్స్ మన రాష్ట్రంలో రెండు చేసాము. స్టేట్ లెవల్ ఎగ్జిబిషన్స్ 14, డిస్ట్రిక్ట్ లెవల్ ఎగ్జిబిషన్స్ 50 చేయడం జరిగింది. టెక్స్‌టైల్ పార్క్ గురించి జోగి రమేష్ గారు మాట్లాడారు. పోచంపల్లిలో 29 కోట్ల రూపాయల ఎక్స్‌పెండీచర్‌తో హ్యాండ్‌లూమ్ పార్క్‌ని ఏర్పాటు చేసాము. అయిదు వందల మందికి ఉపాధి కలుగుతోంది, విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నాము. అదే విధంగా చీరాలలో కూడా అపరెల్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. గౌరవసభ్యులను ఏవైనా సలహాలుంటే చెప్పమనండి. మానవతాదృక్పథంతో ఈ ప్రభుత్వం వారిని ఆదుకోడానికి సిద్ధంగా ఉంది. వారు ఆత్మహత్యలు చేసుకోకుండా, మంచి పనులు చేసే విధంగా మంచి సలహాలు ఇవ్వాలి. ముద్దుకృష్ణమ నాయుడు గారికి మంచి పేరు ఉంది. వారి సర్‌నేమ్ కూడా చాలా బాగుంది. ఆయన మీడియాలో ఎప్పుడు మాట్లాడినా గాలి గారు చాలా మంచిగా మాట్లాడతారు గాలిగా .....

MR. DEPUTY SPEAKER: I thought you both are good friends.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, 314 కోట్ల రూపాయలను వీరి కోసం బడ్జెట్‌లో పెట్టారు. ఇప్పుడు 200 కోట్ల రూపాయలకే పరిమితం చేశారు. నిన్న ముఖ్యమంత్రి గారిని, అనంతపురం జిల్లాలో చేనేత కార్మికుల ఇండివీడ్యువల్ లోన్స్‌కి సంబంధించి నలభై కోట్ల రూపాయలను రద్దు చేయమని, పవర్‌లూమ్స్‌కి సంబంధించి యాభై కోట్ల రూపాయలను రద్దు చేయమని అడగడం జరిగింది. పవర్‌లూమ్స్‌కి పవర్ సబ్సిడీ ఇచ్చారు. ఎఫ్.ఎస్.ఏ అని 2008-09 లో ఇచ్చారు. నూలు ధరలు పెరిగినందు వల్ల, ఎక్స్‌పోర్ట్ లేనందువల్ల, కలర్స్ ధరలు పెరిగినందు వల్ల, నూలు లభ్యంకాకపోవడం వల్ల, ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కాటన్ పెరిగినందువల్ల ఇండస్ట్రీ క్లోజ్ అయిపోయింది. వారికి వేజెస్ దొరకక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎఫ్.ఎస్.ఏ వేశారు అని మేము నగరి నుండి వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిసి చెప్పాము. ముఖ్యమంత్రి గారు కూడా ఎనర్జీ డిపార్ట్‌మెంట్ వారిని పిలిచి అడుగుతాను, అది ఏదైనా ఉంటే నేను తగ్గించే ఏర్పాటు చేస్తానని అన్నారు. దాని గురించి మీరేమైనా చర్యలు తీసుకుంటారా? పవర్‌లూమ్స్‌కి రుణమాఫీ చేయవలసిన అవసరం ఉంది, దాని గురించి పట్టించుకుంటున్నారా? కలర్స్ ధరలు పెరిగిపోయాయి, కేంద్రప్రభుత్వం నుండి తమిళనాడుకు ఎక్కువగా పోతుంది, ఈ విషయాన్ని మీరు గమనించారా? సోనియా గాంధి గారు కోర్ కమిటీ తరువాత డిసెంబర్ 9న అర్ధాంతరంగా ప్రకటించడం వల్ల ఈ రాష్ట్రంలో చిచ్చు రగిలింది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : దానికి సమాధానమిస్తారు. కేశవ్ గారూ .....

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : ముఖ్యమంత్రి గారంటారు, మంత్రులు అంటారు, మేము చెబితే తప్పు అంటారు, అన్ పార్లమెంటరీ అంటారు.

MR.DEPUTY SPEAKER: I have already clarified to you. You have not heard it. I will clarify to you again. That is not proper. I will clarify to you again.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : రూలింగ్ పార్టీ వాళ్లు చెప్పవచ్చు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మీరు ఛెయిర్ చెప్పింది వింటే, మీకు అన్ని అనుమానాలు ఉండవు. నేను చెప్పేది ఒకసారి వినండి. Please listen to me. What I have said was "anything that is said which cannot be defended is what is deleted, because the Member is not a Member of this House." That is what I have said. If you make an allegation against a person who cannot come into the House and defend that will automatically be deleted.

(INTERRUPTIONS FROM SRI G. MUDDU KRISHNAMA NAIDU)

He has not said anything derogatory.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సార్, చేనేత కార్మికుల గురించి ఎవరు మాట్లాడినా, రాష్ట్రంలో వారి పరిస్థితి దయనీయంగా ఉందని అందరూ అంగీకరించాలి. మొన్నటి దాకా రెండు వందల రూపాయల కూలీ వచ్చే వారికి కనీసం నలభై రూపాయలు కూడా రావడం లేదు. అనంతపురం జిల్లాలో ధర్మవరం, ఉరవకొండ, హిందూపూర్, తాడిపత్రిలలో పెద్దఎత్తున చేనేతకార్మికులు ఉన్నారు. మా నియోజకవర్గాలన్నింటిలో వేల సంఖ్యలో దీని మీద ఆధారపడిన వారున్నారు. ఒకసైడ్ గతంలో రుణమాఫీ అని అన్నారు. రెండవ వైపు ఇప్పుడు జీవనాధారం గడవడానికి సబ్సిడీ పై నూలును అందించండి. ఈ ప్రాబ్లమ్ ఎక్కడ నుండి వచ్చిందంటే, చైనా సిల్క్స్ దిగుమతి ఆగిపోవడం వల్ల ఇక్కడున్న నూలు ధరలు పెరిగిపోయాయి. మీరు కేంద్రప్రభుత్వానికి లేఖ రాసి, చైనా సిల్క్ దిగుమతిలో నిజంగా ఇబ్బందులున్నాయో లేదో తెలుసుకోవాలి. దిగుమతి అవుతున్నా కూడా కలకత్తా ట్రేడర్స్ ఆర్టిఫీషియల్‌గా ప్రైస్ పెంచుతున్నారని చేనేత కార్మికులు చెబుతున్నారు. నూలు దిగుమతుల్ని సాఫీగా వచ్చేలా కేంద్రప్రభుత్వం నుండి తీసుకువస్తే భవిష్యత్తులో వారికి నూలు సరైన ధరలకు అందే పరిస్థితి వస్తుంది. అంత కాలంపాటూ, అది ఆర్నెల్లా, సంవత్సరమా అని మీరు సబ్సిడీ మీద నూలు అందిస్తే తప్ప చేనేత కార్మికులకు తిండి దొరికే పరిస్థితి లేదు. చాలా pathetic గా ఉంది. నేను చెప్పేది వాస్తవం. ప్రభుత్వం ఈరోజు పెద్దఎత్తున ఎన్.ఆర్.ఇ.జి.పి ప్రోగ్రామ్‌ను రైతు కూలీలకు ప్రవేశపెట్టింది. అదే పథకాన్ని మీరు చేనేత కార్మికులకు ఏదో ఒక రూపంలో ఇంప్లిమెంట్ చేయించగలరా? వాళ్లకు కనీసం దినవేతనం వంద రూపాయలు వస్తే ఇవ్వాళ భగవంతుడిని విడిచిపెట్టి ప్రభుత్వాన్ని తలచుకుంటారు. కూలికి గడవక, తిండికి గడవక హోటళ్లో కార్మికుల్లాగ పనిచేస్తున్నారు. ఇవాళ్ల వారు ఇంకొక వృత్తికి రావడం లేదు. వాళ్లు చాలా ఇబ్బందులు పడి మళ్లీ ఇళ్లకు వస్తున్నారు. ప్రభుత్వం వీటి మీద స్పష్టమైన ఆన్సర్‌ను ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, మా జిల్లాలో పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులున్నారు. ప్రతిరోజూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నెలకు ఇద్దరో, ముగ్గురో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. సోనియా గాంధి గారికి వాచ్ డాగ్‌గా పనిచేస్తున్నామని గౌరవ మంత్రి గారు ఎప్పుడూ ప్రకటనలు ఇస్తూ ఉంటారు. చేనేత

కార్మికులకు న్యాయం జరగడానికి, మధ్యదళారీలు వారిని దోచుకోకుండా ఉండడానికి వాచ్‌డాగ్‌గా పనిచేసే పద్ధతుల్లో మంత్రి గారు శ్రద్ధగా పనిచేస్తే చేనేత కార్మికులు అభినందిస్తారు. ఆ రకమైన శ్రద్ధ పెడతారా లేదా దాని గురించి ఆలోచిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ కె. మురళీమోహన్ : సార్, శ్రీకాకుళం జిల్లా పొందూరు ఖద్దర్‌కి చాలా ఫేమస్. శాసనసభ్యులు కూడా ఎక్కువగా పొందూర్ ఖద్దర్‌నే వాడతారు. శ్రీకాకుళం జిల్లాలో చాలా మంది చేనేత కార్మికులున్నారు. రాజాం నియోజకవర్గం రేగడాలవలసలో రెండు వందల ఎకరాలను టెక్స్‌టైల్ పార్క్ కోసం గవర్నమెంట్ తీసుకొని దానిని వృధాగా పెట్టడం జరిగింది. ఇమ్మీడియేట్‌గా దానిపై ప్రభుత్వం చర్య తీసుకొని అక్కడ కార్మికులకు ఉద్యోగావకాశాలను కల్పించాలని కోరుతున్నాను.

డా.పి. శంకర్ రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు, రంగారెడ్డి గారు, కొండ్రు మురళీ మోహన్ గారు, కేశవ్ గారు చాలా మంచి సలహాలిచ్చారు. మానవతాదృక్పథంతో వారి సలహాలను ప్రభుత్వం తీసుకుంటుంది. మిడిల్‌మెన్‌కు ఎక్కడా స్థానం లేకుండా , వీవర్స్ లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటాము. మిడిల్‌మెన్ ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నట్లు వారు మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా వారి పైన చర్య తీసుకుంటాము. అదే విధంగా యార్న్ సబ్సిడీ గతంలో పది శాతం ఉండేది, ఇప్పుడు ఇరవై శాతం ఇస్తున్నాము. ఒకేసారి వంద శాతం పెంచిన ఘనత మా ప్రభుత్వానిది. ఈ విధంగా ఏ రాష్ట్రంలో లేదు. అదే విధంగా థ్రిఫ్ట్ ఫండ్. ఇది కేంద్రప్రభుత్వ స్కీమ్. దీంట్లో నాలుగు శాతం కేంద్రప్రభుత్వం, నాలుగు శాతం రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది.

ఉ.9.50

కేంద్ర ప్రభుత్వం దీనిని 2007లో రద్దు చేసింది. దేశంలోని 29 రాష్ట్రాలలో కేవలం మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం వలన అమలు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినా మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నందుకు మీరు అప్రిషియేట్ చేయాలి. అదే విధంగా పవర్ సబ్సిడీని గతంలో తొలగిస్తే మరలా మనం 50 శాతం ఇస్తున్నాం. సిల్క్ వీవర్స్‌కు సిల్క్ యార్న్‌ను ప్రతి కుటుంబానికి నాలుగు కిలోల చొప్పున ఇస్తున్నందున ప్రతి కుటుంబానికి 800 రూపాయల ప్రయోజనం కలుగుతున్నది. ఆప్కో పాత బకాయిలను క్లియర్ చేయడం జరిగింది. హ్యాండ్‌లూం వీవర్స్‌కు కంటిన్యూగా ఇప్పించడానికి మనం రాష్ట్ర ప్రభుత్వంలోని 10 డిపార్టుమెంటులకు రాజీవ్ విద్యా మిషన్‌తో సహా రూ.105 కోట్లకు ఆర్డర్ వచ్చింది. ఆ ఆర్డర్లను అన్ని జిల్లాల వీవర్స్‌కు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. వీవర్స్‌కు కాకుండా బయటవారికి ఇచ్చినట్లు మీ దృష్టికి వస్తే మాకు తెలియజేసినచో తక్షణమే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో బాటు పేమెంట్ కూడా ఇవ్వకుండా దానిని క్యాన్సిల్ చేస్తామని తెలియజేస్తున్నాం.

(చేనేత కార్మికులను ఎన్‌ఆర్‌జిఎస్‌కు అనుసంధానం గురించి తెలపాలని తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్ కోరారు)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః దీంట్లో నేను ముఖ్యమంత్రినైన తరవాత చేనేత కార్మికులు ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారని తెలిసింది. మనం ఆల్రెడీ అనౌన్స్ చేసిన ప్యాకేజ్ ఇంకా ఇంప్లిమెంట్ కాలేదు. రెండు బడ్జెట్‌లలో నిధులు కేటాయించినా కూడా ఆ మొత్తం వారికి చేరలేదని తెలిసి రెవ్యూ చేసి

కేటాయించిన మొత్తంలోనుంచి రూ.109 కోట్లు ఇప్పటికే సొసైటీలకు రిలీజ్ చేయడం జరిగింది. ఇంకా కొన్ని సొసైటీలలో కొన్ని ఇబ్బందులవలన అకౌంటింగ్ సమస్యలున్నాయి. అవి ఇంకా క్లారిఫై కాలేదు. అది కూడా చెక్ చేయడం జరుగుతుంది. ఎవరైతే అర్హత ఉండి వారికి అందలేదో, వారందరికీ అందిస్తాం. రెండోది, సిల్క్ యార్న్ గురించి కేశవ్ గారు అడిగారు. I think he is not aware of it. నేను ముఖ్యమంత్రి అయిన కొద్ది రోజుల్లోనే యార్న్ రేటు చాలా ఎక్కువగా ఉందని పదే పదే వీవర్స్ నుంచి వినతిపత్రాలు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి 150 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సెరిఫెడ్‌నుంచి 50 రూపాయలు మొత్తం కేజీకి 200 రూపాయలు సబ్సిడీ మన రాష్ట్రంలోనే ఇస్తున్నాం. నాకు తెలిసి దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వడంలేదు. మనం మొత్తం 200 రూ.లు ఇస్తున్నాం. కుటుంబానికి నాలుగు నుంచి అయిదు కిలోల చొప్పున కుటుంబానికి 800 రూ.ల నుంచి 1000 రూ.ల వరకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో చేయడం జరిగింది. దీనితోబాటు కాటన్ యార్న్‌కు గతంలో పది శాతం సబ్సిడీ ఉంటే దానిని 20 శాతానికి పెంచడం జరిగింది. దీనివలన మొత్తం రూ.2.6 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది. ఇవి గాక సమస్య ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం దిగుమతులపైన 35 శాతం పన్ను రెటును పెంచింది. దానిని 5 శాతానికి తగ్గించడంకోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాయడం జరిగింది. అంతేగాక కేంద్ర ప్రభుత్వం గ్లోబల్ టెండర్ల ద్వారా సిల్క్ యార్న్‌ను కొనేందుకు నిర్ణయం తీసుకుంది కాబట్టి రేటు తగ్గుతుందని ఆశిస్తున్నాం. కొంచెం అయినా వీవర్స్‌కు మేలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. ఇంకా అదనంగా తీసుకోవలసిన చర్యలేమైనా ఉంటే అవి కూడా కచ్చితంగా తీసుకొంటాం. పవర్‌లూమ్‌లకు ఇస్తున్న సబ్సిడీని గత బడ్జెట్‌లో తీసివేయడం జరిగింది. దానిని జనవరి 1 నుంచి మరలా ఇంప్లిమెంట్ చేశాం. జీవో రాలేదని చెప్పారు, కానీ సబ్సిడీని జనవరి 1 నుంచి అందరికీ ఇంప్లిమెంట్ చేస్తామని తెలియజేస్తున్నాను. పవర్‌లూమ్స్‌కు 50 శాతం పవర్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పినట్లు ఫ్యూయల్ సర్‌ఛార్జ్ అడ్జస్ట్‌మెంట్‌కోసం నేను డిపార్టుమెంటుకు పంపించాను. వెరిఫై చేసిన తరవాత ఎంత ఇబ్బందికరంగా ఉంటుంది, ఎంత అవుతుందో చూసిన తరవాత సరైన నిర్ణయం తీసుకుంటాం.

(చేనేత కార్మికులను ఎన్‌ఆర్‌జిఎస్‌కు అనుసంధానం గురించి తెలపాలని తెదేపా సభ్యులు శ్రీ పి.కేశవ్ మరోసారి కోరారు)

ఇది మంచి సజెషన్. ఎన్‌ఆర్-ఈజిఎస్‌తో సింక్రనైజ్ చేసేందుకు ఏ విధంగా చేయాల్నో ప్రాజెక్ట్ మాదిరిగా చేసేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుంది. అది ఆల్రెడీ కొంచెం చేస్తున్నారు. ఇంకా ఏ విధంగా మేలు చేసేందుకు వీలుంటే ఆ విధంగా అన్ని చర్యలు తీసుకొంటాం.

(పవర్‌లూమ్స్ గురించి కూడా చెప్పాలని తెదేపా సభ్యులు శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు కోరారు)

హ్యాండ్‌లూమ్స్ వరకే ఆరోజు అనౌన్స్ చేశాం. We will consider all these things.

MR. DEPUTY SPEAKER: Detailed examination can be done.

రెండవ అధికార భాషగా ఉర్దూ అమలు

ప్రశ్న నెం. 23 (3942)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసి (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహమ్మద్‌ఖాన్ (యాకుత్‌పురా), మహ్మద్ ముక్తాదాఖాన్ (కారవాన్), మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్ (నాంపల్లి), సయ్యద్ అహమ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహమ్మద్ మోజంఖాన్ (బహదూర్‌పుర), అహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల (మలేపెట) – గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఉర్దూ ద్వితీయ అధికార భాషగా త్రిభాషా పథకం అమలుచేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) ఉర్దూ కొరకు రెండవ అధికార భాషా సంఘం, త్రిభాషా సూత్రం అమలుకు పర్యవేక్షణ కమిటి ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా;

ఇ) ఉర్దూ రెండవ అధికార భాషగా ప్రకటించిన జిల్లాల సంఖ్య ఎంత? అధికార భాషగా ఉర్దూ అమలు స్థితి, జిల్లాలవారీగా పనిచేయుచున్న ఉర్దూ సిబ్బంది వివరాలు.

ఈ) ఉర్దూ రెండవ అధికార భాషగా ప్రకటించినప్పటి నుండి ఉర్దూ టైపిస్టులు, అనువాదకుల నియామకం కొరకు తీసుకుంటున్న చర్యలు.

గృహనిర్మాణ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున) (శ్రీ కన్నా లక్ష్మినారాయణ):

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ మరియు

ఈ) హైదరాబాదు, కర్నూలు, కడప, నిజామాబాద్, అనంతపూర్, రంగారెడ్డి, మెదక్, గుంటూరు, ఆదిలాబాద్, చిత్తూరు, మహబూబ్‌నగర్, నెల్లూరు, వరంగల్, కరీంనగర్, నల్గొండ మొత్తం 15 జిల్లాలలో ఉర్దూ రెండవ అధికార భాషగా ప్రకటించి అమలు చేయబడుతున్నది. రాష్ట్రంలో పైన తెలిపిన 15 జిల్లాలలో నియామక నిబంధనలను అనుసరించి ఉర్దూ టైపిస్ట్, ట్రాన్స్‌లేటర్ పోస్టులు కలెక్టర్ కార్యాలయాలలో అవసరం ఉన్నదని గ్రహించినట్లయితే, ఒక టైపిస్ట్ పోస్టును ఉర్దూ టైపిస్ట్ పోస్టుగా, ఒక సీనియర్ అసిస్టెంట్ పోస్టును ట్రాన్స్‌లేటర్‌గా మార్చుకొనుటకు జిల్లా కలెక్టర్లకు అధికారాలిస్తూ 21.12.1999 తేది గల జి.ఏ(ఒ.ఎల్.1) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.545, తేది.7.11.2007 గల జి.ఏ(ఒ.ఎల్.1)శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం .835 ద్వారా తదుపరి ఆదేశాలు జారీ చేయడమైనది.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Dy.Speaker Sir, firstly I wish to make it very clear in an unequivocal terms that the official position of Urdu has been completely destroyed and eliminated in the State of Andhra Pradesh. Despite the fact that the Gentlemen's Agreement reached between Andhra and Telangana leaders before the formation of Andhra Pradesh State, provided for continuation of official status of Urdu which was in use in the erstwhile State of Hyderabad and assured that the official status of Urdu shall be continued. Contrary to this clause of Agreement, systematically the use of Urdu language officially in administration, education, official activities were discouraged and every effort was made to replace Urdu and not English and introduce Telugu in the State administration from village to Secretariat level.

Sir my first question to the Hon'ble Minister is, can the Minister brief me as to what exactly is the meaning of three language formula? What is this formula? I would like to have a brief on this. Secondly, was any G.O., issued to safeguard the Urdu

language? Can the Hon'ble Minister tell me which were those G.Os which were issued and what are the implementations happening on those G.Os? Thirdly, I would also like to know from the Hon'ble Minister as to what is the monitoring body to implement Urdu as the Second Official language in the State of Andhra Pradesh.

Sir, the Hon'ble Minister in his reply for (C) and (D) has mentioned about some G.Os. He has also mentioned about authorizing District Collectors to convert one post of Typist as Urdu Typist and one post of Senior Assistant as Junior Translator, if needed. I would like to know Sir, in how many districts has this been converted and these posts have been allotted? I have a list of the districts in which Urdu has been declared the Second Official language and I also have a list as to how many Collectorates have Urdu translators, Urdu Typists and how many Urdu applications are accepted and replies have been given in Urdu. I have all those details.

ఉ.10.00

Sir, I would also like to know whether there is any Minority Welfare Officer. If yes, what are the duties? In his duties, Is this also there, that we have to monitor the implementation of Urdu or not? I would also like to know this reply also. Sir, I would also like to know what does this G.O. clearly says? How should Urdu be implemented**?**

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! یہ باتیں بہت اہم ہیں کہ کس طریقہ سے اردو کا اطلاق کیا جانا چاہئے اور کس طرح سے اردو کے ساتھ انصاف کیا جانا چاہئے۔ میں چاہتا ہوں کہ منسٹر صاحب اس ایوان میں میرے علم میں لائیں اور بتائیں کہ ان G.Os. میں کیا کیا احکامات دئے گئے اور اس پر کتنی عمل آوری ہو رہی ہے؟ میں منسٹر صاحب سے یہ جواب چاہتا ہوں، یہ جواب آنے کے بعد اگر آپ موقع دیں گے تو پھر دوبارہ منسٹر صاحب سے کچھ سوالات کرنا چاہوں گا۔

శ్రీ డి. నరేంద్ర కుమార్: స్పీకర్ సార్...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారూ.. ఒక్క నిమిషం. I will give you Sreenivas Garu.. There is another supplementary.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, నేను మంత్రి గారిని అడిగేదేమంటే ఉర్దూ నేర్చుకున్న టీచర్లు వున్నారు. మన డిపార్టుమెంట్లలో టీచర్ల పోస్టులు ఏవైతే వున్నాయో, అవి రొటేషన్లో కొన్ని రిజర్వు కావడం మూలాన ఉర్దూ చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు రాని పరిస్థితి వుంది కాబట్టి, గతంలో రిలాక్సేషన్ ఇచ్చారు. కాబట్టి, ఉర్దూ నేర్చుకున్నా కూడా ఉద్యోగాలు రాని పరిస్థితి వుంది కావున, రొటేషన్లో ఏవైతే భర్తీ చేయని ఖాళీలు వున్నాయో వాటి కి మినహాయింపునిచ్చి, ఉర్దూ చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, నా నియోజకవర్గంలో కోటవీధి అని ఒక ప్రాంతం వుంది. మెజారిటీ ముస్లిం సోదరులు అక్కడ నివసిస్తున్నారు. అక్కడి ఉర్దూ పాఠశాలను దాదాపు 1890 లో ప్రారంభించారు. దానికి నేను శాసన సభ్యుడిని అయిన తరువాత ఆ మధ్యకాలంలో మరమ్మత్తులు చేయించడం జరిగింది. కానీ, పురాతనమైనటువంటి భవనమైనందున దానికి శాశ్వతమైనటువంటి భవనం పునర్నిర్మించినట్లయితే అక్కడ ఉర్దూ భాష వృద్ధి చెందుతుంది, అలాగే అక్కడి ఉపాధ్యాయులకు, విద్యార్థినీ

విద్యార్థులకు కూడా సరైనటువంటి వసతులు ఏర్పడతాయి. కావున, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే ఆ పాఠశాల అభివృద్ధికి, పునర్నిర్మాణానికి కావాల్సినటువంటి నిధులు కేటాయించే కార్యక్రమం చేయాల్సిందిగా కోరుతున్నాను.

		Phy	Fin	Phy	Fin	Phy	Fin	Phy	Fin	Phy	Fin	Phy	Fin
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	Srikakulam	9	0.584	8	0.224	0	0.000	60	0.920	77	1.728	0	0.000
2	East Godavari	16	2.152	29	1.044	9	0.486	30	0.540	84	4.222	0	0.000
3	West Godavari	25	1.800	20	0.720	3	0.162	33	0.594	81	3.276	0	0.000
4	Guntur	17	1.224	0	0.000	22	1.188	22	0.396	61	2.808	0	0.000
5	Prakasam	0	0.000	32	0.890	44	1.650	15	0.210	91	2.750	1096	205.500
6	Nellore	0	0.000	0	0.000	60	1.070	5	0.053	65	1.123	0	0.000
7	Kadapa	59	4.246	32	1.152	67	3.618	56	1.008	214	10.024	0	0.000
8	Kurnool	20	0.800	0	0.000	0	0.000	0	0.000	20	0.800	0	0.000
9	Nalgonda	60	2.520	40	0.840	0	0.000	90	0.945	190	4.305	0	0.000
10	Vizianagaram	2	0.126	6	0.210	3	0.126	6	0.114	17	0.576	0	0.000
11	Visakhapatna m	11	0.616	6	0.165	31	1.600	50	0.860	98	3.241	0	0.000
12	Hyderabad	6	0.432	1	0.036	1	0.054	8	0.144	16	0.666	0	0.000
13	Rangareddy	7	0.504	0	0.000	0	0.000	9	0.162	16	0.666	0	0.000
14	Warangal	100	4.200	40	0.840	40	0.840	80	0.840	260	6.720	0	0.000
	Total	**332**	**19.204**	**214**	**6.121**	**280**	**10.794**	**464**	**6.786**	**1290**	**42.905**	**1096**	**205.500**

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES, SPINNING MILLS,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES.

DETAILED ANSWER TO CLAUSE (b) OF LAQ No.3780 (Starred) notice given by Sri G.Mallesh and (3) other MLAs.

ANNEXURE-II

YARN SUBSIDY SCHEME : SUBSIDY RELEASED FROM 2008-09 UPTO 31-03-2010

(Amount in Rupees)

Sl. No	Name of the District	Total releases
1	2	3
1	Srikakulam	1260300
2	Vizianagaram	261220
3	Visakhapatnam	10600
4	East Godavari	4073326
5	West Godavari	231696
6	Krishna	891818
7	Guntur	1833400
8	Nellore	0
9	Prakasam	1073865
10	Anantapur	0
11	Tirupati	288691
12	Kadapa	5099600
13	Kurnool	522800
14	Hyderabad	161186
15	Ranga Reddy	0
16	Warangal	2562138
17	Khammam	0
18	Karimnagar	5374531
19	Mahabubnagar	327596
20	Medak	721400
21	Adilabad	172500
22	Nalgonda	964503
23	Nizamabad	11426
Total		**25842596**

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES , SPINNING MILLS,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES

DETAILED ANSWER TO CLAUSE (b) OF LAQ No.3780 (Starred) notice given by Sri G.Mallesh and (3) other MLAs.

ANNEXURE - III

Handloom Weavers Covered under Mahatma Gandhi Bunker Bima Yojana From 2005-06 upto 31-03-2010

Sl. No.	Name of the District	No. of Weavers covered during the year 2009-10	Premium / subsidy paid (Rs.)
1	2	3	4
1	Srikakulam	4548	11,37,000
2	Vizianagaram	1653	4,13,250
3	Visakhapatnam	2724	6,81,000
4	EastGodavari	15766	39,41,500
5	WestGodavari	4298	10,74,500
6	Krishna	4546	11,36,500
7	Guntur	5540	13,85,000
8	Prakasam	7490	18,72,500
9	Nellore	3525	8,81,250
10	Chittoor	2773	6,93,250
11	Kadapa	6878	17,19,500
12	Ananthapur	10005	25,01,250
13	Kurnool	3328	8,32,000
14	Mahaboobnagar	4500	11,25,000
15	Rangareddy	221	55,250
16	Hyderabad	197	49,250
17	Medak	506	1,26,500
18	Nizamabad	0	0
19	Adilabad	96	24,000
20	Karimnagar	3211	8,02,750
21	Warangal	3782	9,45,500
22	Khammam	127	31,750
23	Nalgonda	4746	11,86,500
	Total	**90460**	**2,26,15,000**

Benefits:

(Amount in Rs.)

Natural death	60000
Accidental death	150000
Partial disability	75000
Total disability	150000

Scholarships to (2) children for 4 years from 9th standard to 12th standard @ Rs.1200/- Per Annum.

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES, SPINNING MILLS,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES

DETAILED ANSWER TO CLAUSE (b) OF LAQ No.3780 (Starred) notice given by Sri G.Mallesh and (3) other MLAs.

ANNEXURE - IV

Handloom Weavers Covered under Health Insurance Scheme from 2005-06 upto 31-03-2010

(Rs. in lakhs)

Sl. No.	Name of the District	No. of Weavers covered during the year 2009-10	Premium / subsidy paid
1	2	3	4
1	Srikakulam	3221	28.61
2	Vizianagaram	2471	21.95
3	Visakhapatnam		
4	EastGodaravi	12367	109.86
5	WestGodavari	3672	32.62
6	Krishna	6425	57.07
7	Guntur	5205	46.24
8	Prakasam	10209	90.69
9	Nellore	5266	46.78
10	Chittoor	9351	83.06
11	Kadapa	9973	88.59
12	Ananthapur	23542	209.12
13	Kurnool	3614	32.1
14	Mahaboobnagar	4247	37.73
15	Rangareddy	412	3.66
16	Hyderabad		
17	Medak	883	7.84
18	Nizamabad		
19	Adilabad	3340	29.67
20	Karimnagar		
21	Warangal	10297	91.47
22	Kammam		
23	Nalgonda	5532	49.14
	Total	**120027**	**1066.2**

Benefits:

(Amount in Rs.)

1	Annual limit for family 1+3	15000
	Sub limits per family:	
2	All pre existing diseases + New	15000
3	Maternity benefits (per child for the first two)	2500
4	Dental treatment	250
5	Eye treatment	250
6	Spectacles	250
7	Domiciliary Hospitalization	4000
8	Aurveda /Sidda / Unani / Homeopathic	4000
9	Hospitalization (including pre and post)	15000
10	Baby coverage	500
11	OPD	7500

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES, SPINNING MILLS,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES

DETAILED ANSWER TO CLAUSE (b) OF LAQ No.3780 (Starred) notice given by Sri G.Mallesh and (3) other MLAs.

ANNEXURE - V

Sanction of Workshed-cum-houses and Worksheds under Centrally sponsored workshed-cum-housing scheme from 1985-86 to 2005-06

Sl. No.	Name of the District	No. of Weaver beneficiaries			Subsidy Amounts released (Rs. in Lakhs)		
		Workshed-cum-houses	Worksheds	Total	Central	State	Total
1	2	3	4	5	6	7	8
1	Srikakulam	967	347	1314	159.86	51.41	211.27
2	Vizianagaram	280	50	330	38.69	13.02	51.71
3	Visakhapatnam	1462	137	1599	177.96	61.21	239.17
4	EastGodaravi	4160	1120	5280	554.04	194	748.04
5	WestGodavari	3064	1012	4076	309.96	139.10	449.06
6	Krishna	830	712	1542	122.44	43.27	165.71
7	Guntur	974	603	1577	99.73	47.07	146.8
8	Prakasam	505	528	1033	71.36	27.35	98.71
9	Nellore	1129	226	1355	178.89	52.21	231.1
10	Chittoor	83	0	83	6.78	2.93	9.71
11	Ananthapur	971	566	1537	128.13	49.55	177.68
12	Kadapa	1012	0	1012	108.43	38.92	147.35
13	Kurnool	938	369	1307	134.67	45.22	179.89
14	Mahaboobnagar	647	180	827	77.49	30.27	107.76
15	Nalgonda	1630	1879	3509	244.78	95.71	340.49
16	Rangareddy	31	12	43	1.11	1.3	2.41
17	Hyderabad	37	0	37	5.18	1.39	6.57
18	Warangal	1217	360	1577	133.4	56.05	189.45
19	Kammam	0	0	0	0	0	0
20	Medak	312	533	845	60.64	22.77	83.41
21	Nizamabad	26	0	26	0.78	0.98	1.76
22	Karimnagar	981	2833	3814	182.02	84.25	266.27
23	Adilabad	152	6	158	7.81	4.83	12.64
Total		**21408**	**11473**	**32881**	**2804.15**	**1062.81**	**3866.96**

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES, SPINNING MILLS,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES

DETAILED ANSWER TO CLAUSE (b) OF LAQ No.3780 (STARRED) NOTICE GIVEN BY SRI G.MALLESH AND (3) OTHER MLAS.

ANNEXURE-VI

STATUS ON RELEASES MADE BY THE STATE AND CENTRAL GOVERNMENTS UNDER THRIFT FUND-CUM-SAVINGS & SECURITY SCHEME FROM 1984-85 UPTO JANUARY 2011.

Name of the scheme	Year	No. of weavers covered under the scheme	State Govt. sanctions	Central Govt. Sanctions	Total	Remarks
1	2	3	4	5	6	7
Thrift fund - cum - Savings & Security Scheme	1984-85	2074	1.00	0.00	1.00	
	1985-86	6034	7.50	2.68	10.18	
	1986-87	10550	13.30	4.38	17.68	
	1987-88	12537	8.00	9.00	17.00	
	1988-89	14550	17.30	5.00	22.30	
	1989-90	15929	15.00	10.00	25.00	
	1990-91	16437	15.00	10.70	25.70	
	1991-92	21958	25.00	15.00	40.00	
	1992-93	25827	55.00	25.00	80.00	
	1993-94	33500	55.00	60.00	115.00	
	1994-95	35000	72.00	46.00	118.00	
	1995-96	36750	0.00	80.00	80.00	
	1996-97	38250	146.00	80.10	226.10	
	1997-98	40500	0.00	135.00	135.00	
	1998-99	42000	200.00	34.38	234.38	
	1999-00	18617	0.00	41.04	41.04	
	2000-01	17067	41.30	0.00	41.30	
	2001-02	19862	25.00	0.00	25.00	
	2002-03	26299	37.50	0.00	37.50	
	2003-04	26082	25.00	0.00	25.00	
	2004-05	25628	0.00	0.00	0.00	
	2005-06	26504	100.00	100.00	200.00	
	2006-07	13658	0.00	0.00	0.00	
	2007-08		100.00	0.00	100.00	
	2008-09		140.00	100.00	240.00	
	2009-10		0.00	74.13	74.13	
	2010-11 (Jan.11)		98.74	0.00	98.74	
			1,197.64	**832.41**	**2,030.05**	

Dr.P.SHANKER RAO,
MINISTER FOR HANDLOOMS AND TEXTILES, SPINNING MILL,
SMALL SCALE INDUSTRIES, KHADI & VILLAGE INDUSTRIES BOARD,
PUBLIC ENTERPRISES

ఉ.10.50

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే దీన్ని గురించి బి.ఎ.సి లో కూడా మేము చెప్పడం జరిగింది. చేనేత కార్మికుల సమస్యల గురించి, రైతుల సమస్యల గురించి చర్చించాలని డే వన్ బిఎసిలోనే మేము చెప్పడం జరిగింది. శాసన సభ యింకొక 13 రోజులు మాత్రమే వుంది. అయితే, ఈ విషయం చర్చకు వస్తుందని మాకు నమ్మకం లేదు. వచ్చినా దానిని మీరు సింగిల్ సప్లిమెంటరీగా కాకుండా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు ఇందాక హౌస్‌లో లేరు. ఎర్లీయర్ ప్రశ్నపైన సబ్సిడీలపైన గౌరవ సభ్యులు అడిగిన అనుబంధ ప్రశ్నలు అన్నింటికీ మంత్రి గారు సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా ఆ విషయమై సమాధానం చెప్పారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, వారు సమాధానం చెప్పారు. వారిచ్చిన సమాధానంతో సమస్య పరిష్కారం అవుతుందని, మీరు శాటిస్‌ఫై అయ్యారా? ఇది చాలా ముఖ్యమైన ప్రశ్నండీ. రెలెవెంట్ క్వశ్చన్. మాకు దీనిపై స్పష్టమైన సమాధానం కావాలి. వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ఆధారపడి జీవించేటటువంటి వృత్తి , పరిశ్రమ యిది.

ఈ ప్రభుత్వం చాలా సార్లు దీన్ని గురించి చెప్పింది. మొత్తం మీద మీరు చెప్పింది రూ. 312 కోట్లను యిస్తామని, బకాయిలన్నిటికి కూడా ఒక కొత్త ప్యాకేజీ యిస్తామని. దాని ప్రకారం చేనేత పరిశ్రమను రివైవ్ చేస్తామని కూడా పదేపదే చెప్పారు. ఇప్పుడే కాదు ఆ నాడు గౌ. రాజశేఖర రెడ్డి గారు వున్నప్పుడు కూడా అదే విషయం చెప్పారు. గవర్నర్స్ అడ్రెస్‌లో, బడ్జెట్‌లో కూడా దీనిని గురించి మీరు పెట్టడం జరిగింది. అయితే, చెప్పిన ప్రకారం ఖర్చు పెట్టడం మాత్రం జరగలేదు. అప్పుడు 2010 మార్చిలో మీరు 31.03.2011 లోపు ఈ రూ.312 కోట్లు ఖర్చు పెడతామని చెప్పారు.

అయితే, ఈ రోజు మీరు రిలీజ్ చేసిన బడ్జెట్, ఖర్చు పెట్టిన బడ్జెట్ వేరుగా వుంది. ఖర్చు పెట్టనది రూ. 200 కోట్లు మాత్రమే. ఒక ప్రక్కన 1977 మంది చేనేత కార్మికులు గత 7 సంవత్సరాలుగా ఆత్మహత్యలు, ఆకలి చావులతో చనిపోయినట్లుగా స్టేట్‌మెంట్ యిచ్చారు. ఇంకో ప్రక్కన 2010 డిసెంబరు 17 వ తేదీన మీరు ఇంటర్వీన్ అయి, కాన్ఫరెన్స్ చాలా స్పష్టంగా ఈ విషయమై చెప్పారు. 2010 సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లలో ఆ రెండు నెలల్లో 25 మంది మాత్రమే చనిపోయారని చెప్పారు.

కాని మీరు ఈ రోజు 29,76,77,78,79 నెంబర్ జీవోలను ఇష్యూ చేశారు. అయిదు రకాల జీవోలను ఇష్యూ చేశారు. ఆ జీవోలలో రూ. 312 కోట్లు యిస్తామని చాలా స్పష్టంగా ఉంది. 6 వ తేదీ ఫిబ్రవరి 2011న జీవో నెంబర్ 15, 16, 17 లను మీరు ఇష్యూ చేశారు. అయితే, ఆ జీవోలలో బడ్జెట్‌ను రూ. 107 కోట్లకు కుదించారు. నేను అడుగుతున్నది మీరు మూడు సంవత్సరాలుగా రూ. 312 కోట్లు యిస్తామని చెప్పారు. గౌ. రోశయ్య గారు ఫైనాన్స్ మినిష్టర్‌గా వున్నప్పుడు, వారి ఆధ్వర్యంలో మీరు ఒక కమిటీని వేశారు. ఆ తర్వాత కమిటీల మీద కమిటీలను వేశారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను పెట్టారు. ఇన్ని చేసీ, మేం చీరాలలో ధర్నా చేస్తున్నామంటే , దానికి ముందు రోజు ఆదివారం అయినా, ఆ రోజు ఒక జీవో ఇష్యూ చేశారు.

ఆదివారం కూడా అధికారులు పనులు చేస్తున్నారంటే చాలా సంతోషం. అంటే మీ గవర్నమెంట్ చాలా సమర్థవంతంగా పనిచేస్తున్నదనే చెప్పుకోవాలి. అంటే మిగిలిన రోజులలో పనులు చేయకపోయినా, మీరు సండే రోజు జీవోను ఇష్యూ చేశారు. అదేకాదు, ఆ జీవోలో ఇవ్వాల్సిన బడ్జెట్‌ను రూ. 108 కి కుదించే పరిస్థితికి వచ్చారు. అయినా, ఇప్పటి వరకూ ఒక్క పైస కూడా ఖర్చు పెట్టలేదు. మీరు యిక్కడ యిచ్చిన సమాచారం చూస్తే, వెరీ హారిబుల్. రాష్ట్రం మొత్తంలో ఒక లక్షా ఒక వేయి నాలుగువందల పదిహేను (1,01,415) చేనేత సహకార సంఘాలున్నాయి. అందులో 872 సహకార సంఘాలు మాత్రమే నేడు యాక్టివేటయి వున్నాయని, మిగిలిన 543 సహకార సంఘాలు మూతపడి వున్నాయని మీరిచ్చిన సమాధానంలో వుంది. ఋణాల యిచ్చే పరిస్థితి చూస్తే 173 సహకార సంఘాలకు మాత్రమే యిస్తున్నారు.

అలాగే, మొత్తం రాష్ట్రంలో 3 లక్షల 23 వేల మగ్గాలుంటే, అందులో 1 లక్షా 52 వేలు మాత్రమే పని చేస్తున్నాయి. అంటే ఒక లక్షా 70 వేల మగ్గాలు పని చేయడం లేదు. దాదాపు 60 నుంచి 70 శాతం మగ్గాలు పని చేయడం లేదు. ఈ రోజు ఎంత దయనీయమైన, దారుణమైన పరిస్థితుల్లోకి చేనేత కార్మికులు వచ్చారో చూడండి. వాళ్లు చాలా కష్టపడటమే కాదు మగ్గాలు అమ్ముకునే పరిస్థితుల్లోకి వారు వచ్చారు. నూలు ధరలు పెరిగాయి,రంగుల ధరలు పెరిగాయి, పట్టు రసాయనికి ధరలు పెరిగాయి. కాని మనం వారికి సహాయం చేసే పరిస్థితే లేదు. ఒకప్పుడు నూలు కె.జి. రూ. 800 లకు అమ్మే వారు. ఈ రోజు అది రూ. 2 వేలు అయింది. ఒకప్పుడు రూ.1200 లకు అమ్మే పట్టు ధర ఈ రోజు కె.జి. రూ. 3 వేలయింది. మీరిచ్చిన డాక్యుమెంట్స్‌లో ఈ సమాచారం అంతా వుంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, ఈ విషయమై గౌరవ ముఖ్య మంత్రి గారు కలుగచేసుకుని ఇదివరకే సమాధానం చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సమాధానం చెప్పడం కాదండీ, సమస్య పరిష్కారం చేయాలి. ఆ మార్గంగా ఆలోచన చేయండి. ఈ రోజు చేనేత కార్మికులు నష్టాలతో కష్టాలలో, ఇబ్బందులలో వున్నారు. ఈ రోజు మీరు పెట్టిన ఎన్‌క్లోజర్‌లో District-wise details of subsidy released under Basic Inputs of Cluster Approach under Integrated Handloom Development Scheme from 2008-09 to 31.03.2010 are given. మీరు రూ. 89 లక్షలు అన్నారు. సంవత్సరం 2008 – 09 మరియు 2009– 10 వరకూ మీరు యిచ్చింది, మీరు ఖర్చుపెట్టిందీ రూ. 89 లక్షలు.

అలాగే, మరొక ప్రక్క వర్క్‌షాప్స్‌కు, క్లస్టర్ అప్రోచ్‌కి, బేసిక్ యిన్‌పుట్స్‌కి 2008–09, 2009–10 మార్చి వరకూ ఖర్చు పెట్టింది రూ. 205 కోట్లు. 2008–09 నుంచి సబ్సిడీకి ఖర్చు పెట్టింది రూ. 258 లక్షలు. ఇళ్ల కోసం , మహాత్మా గాంధీ బన్‌కర్ బీమా యోజన కింద బీమా కొరకు మొత్తం రూ. 2 కోట్ల 26 లక్షలు యిచ్చారు. ఇంకో ప్రక్క హెల్త్ ఇన్స్యూరెన్సు కింద 2005–06 నుంచి నిన్నటివరకూ మీరు ఖర్చు పెట్టింది రూ. 10 కోట్లు. అంటే సంవత్సరానికి రూ. ఒక కోటి చొప్పున ఖర్చు పెట్టారు. వర్క్ షాప్స్ కమ్ హౌసెస్ స్కీమ్ లేదు. మొత్తానికి అది లేకుండా పోయింది. ఒకప్పుడు రూ. 40 వేలు హౌస్‌కు యిచ్చే వారు. ఇప్పుడు దానికి రూ. 25 వేలకు తగ్గించారు. వర్క్ కం హౌస్‌లకు గాని, వర్క్ షాప్స్‌కి గాని ఆ మొత్తం స్కీమ్‌ని ఎత్తివేసి మొత్తం హౌసింగ్‌కు 1985–86 నుంచి మీరు ఎంత ఖర్చు పెట్టారో చెప్పలేదు. అలాగే, 1985–86 సంవత్సరం నుంచి 2005–06 సంవత్సరం వరకూ ఖర్చు పెట్టింది రూ. 38 కోట్లు. మొత్తం

యిచ్చిన ఇళ్లు 32 వేలు. అదే విధంగా ఇంకో ప్రక్కన సెంట్రల్ త్రిఫ్ట్ స్కీం 1984-85 నుంచి నిన్నటి వరకూ రూ. 20 కోట్లను ఖర్చు పెట్టారు.

అధ్యక్షా, నేను అడిగేది మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఆ త్రిఫ్ట్ స్కీం లేదు. 2004-05 సంవత్సరానికి ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. 2006-07 సంవత్సరానికి కూడా ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. 2009-10 సంవత్సరంలో రూ. 74 లక్షలు, 2010-11 సంవత్సరంలో రూ. 98 లక్షలకు ఇచ్చారు. ఎన్ని గ్రూపులకు యిచ్చారన్న విషయం చెప్పే పరిస్థితి యిక్కడ లేదు. ఈ రోజు నేను మంత్రి గారిని, గవర్నమెంటును ఒకటే అడుగుతున్నాను, చేనేత కార్మికుల పరిస్థితులు చాలా దారుణంగా వున్నాయి, ఆకలితో చాలా మంది చనిపోవడం జరుగుతోంది. చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిక్కుతోచని పరిస్థితులలో వున్నారు. మట్టి పనులు కూడా చేసుకుని జీవించలేని పరిస్థితులలో వారున్నారు. ఏ పనీ చేసుకునే అవకాశం లేక, దొరకక కొందరు బయటకు వెడుతున్నారు. పెద్ద ఎత్తున నష్టపోయిన వారు చేనేత కార్మికులే. మనం వారిని ఆదుకోవాలి. వారి కోసం మీరు యిచ్చిన డీటెయిల్సు ఏవైతే వున్నాయో అవి నామమాత్రంగా వున్నాయి. కాని సమస్య చాలా భయంకరంగా వుందన్న విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. సమస్యను అర్థం చేసుకుని మీరు దాన్ని పరిష్కారం చేస్తారని మేం ఆశించాము. అయితే, మీరు నాలుగు, అయిదు సంవత్సరాలుగా రూ. 312 కోట్లు యిస్తామని, యిస్తున్నామని చెప్పి కడాన రూ.108 కోట్లకు పరిమితం చేసి దానిని ఖర్చు పెట్టడం జరిగింది.

ఉ.11.00

డా.పి. శంకర్‌రావు : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు వారు సభలో లేరు. ఈ రోజు ప్యాకేజీ ఏదైతే ఇచ్చామో అది హిస్టారిక్ ప్యాకేజీ. గత ప్రభుత్వం చేనేత కార్మికుల మరణాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు మేం తీసుకొన్న ప్యాకేజీ కంటే మంచి ప్యాకేజీ దేశంలో ఎక్కడ ఉన్నా వారిని చెప్పమనండి we are going to implement.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు : (మైక్ లేకుండా ప్రస్తావించారు) తమిళనాడు వెళ్లి చూద్దాం రండి.

డా.పి. శంకర్‌రావు : అధ్యక్షా, తెప్పించండి. మేము తమిళనాడు ప్యాకేజీ కూడా తెప్పించాం. We are prepared. భారతదేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో అన్ని శాఖల ద్వారా 365 రోజులు పని కల్పించే విధంగా, పది శాఖల ద్వారా సుమారు మూడు వందల కోట్ల రూపాయల విలువైన క్లాత్ కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకొన్నాము. లోన్ వెయివర్ క్రింద 123 కోట్ల 29 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా ఏవైతే రిపోర్ట్స్ వచ్చాయో వాటిని ఆధారంగా చేసుకొని ఆప్కాబ్‌ని 50 శాతం తగ్గించమని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పే సమయంలో చంద్రబాబు నాయుడు గారు సభలో లేరు. మళ్లీ వారు చెప్పిన అంశాన్నే రిపీట్ చేశారు. ఈ బడ్జెట్‌లో రెండు వందల కోట్ల రూపాయలు పెట్టాము. గౌరవ సభ్యుల వద్ద ఏదైనా సమాచారం ఉంటే ఇవ్వండి. As on date, బ్యాంకర్స్ ద్వారా, మా డిపార్ట్‌మెంట్ ద్వారా వచ్చిన సమాచారం ప్రకారం రూ.109 కోట్ల 23 లక్షలు మేము రిలీజ్ చేశాము. We are prepared to issue.. త్రిఫ్ట్ స్కీమ్ అన్ని రాష్ట్రాల్లో 2007వ సంవత్సరం నుండి విత్‌డ్రా చేశారు. కానీ మన రాష్ట్రంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం నాలుగు శాతం, మనం నాలుగు శాతం పెట్టుకొంటున్నాము. పవర్ సబ్సిడీ మనం 50 శాతం ఇస్తున్నాము. స్కిల్డ్ వీవర్స్‌కి

సంబంధించిన ప్రతి ఫ్యామిలీకి ముడి సరకు నిమిత్తం రూ.800లు ఇచ్చి రిహాబిలిటేట్ చేస్తున్నాం. ఎన్ని రోజుల నుండో ఆప్కాబ్‌కి ఉన్న డ్యూస్‌ని కూడా మేము రిలీజ్ చేయడం జరిగింది. అదనంగా వారు సలహా ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మేము తీసుకొన్న చర్యలు గతంలో ఏ ప్రభుత్వం తీసుకోలేదు. మమ్మల్ని అప్రీషియేట్ చేయాలి. మంచి పనిని మంచి అనండి. రూ.312 కోట్లని అన్నారు. మాకు ఉన్న సమాచారాన్ని ఇచ్చాము. ఇంకా మార్చ్ 31 వరకు సమయం ఉంది. ఆ సమయం వరకు కూడా సమాచారం వస్తే, అర్హులైన అందరికీ ఇస్తాము. బోగస్ సంస్థలను రద్దు చేస్తామని మేం వాలెంటరీగా పిలుపు ఇచ్చాము. బోగస్ సంస్థల వారెవరైతే ఉన్నారో, వారి యజమానులకు కాకుండా, అందులో ఉన్న సభ్యులకు ఇచ్చే విధంగా మొట్ట మొదటిసారి చర్యలు తీసుకొంది మా ప్రభుత్వం. అర్హులైన వారికి లబ్ధి జరగాలని మా ఆకాంక్ష. ఈ విధంగా మేం చర్యలు తీసుకొంటున్నాము. ఇంకా మంచి చర్యలు తీసుకొనే విధంగా మీరు సలహాలు ఇవ్వండి. వాటిని పరిశీలించి మా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు 1990 నుండి జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో ప్రజలందరికీ తెలుసు.

(అంతరాయం)

ఇప్పుడు మేము చర్యలు తీసుకొన్న తరువాత ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగడం లేదు. జన్యూన్ సంస్థలకు లబ్ధి జరిగే విధంగా మేము చర్యలు తీసుకొంటున్నాం. పెద్దలు చంద్రబాబు నాయుడు గారు తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు. వారికి మంచి అనుభవం ఉంది. కన్‌స్ట్రక్టీవ్ సజషన్స్ ఇస్తే తప్పకుండా మా ప్రభుత్వం మానవీయ దృక్పధంతో చర్యలు తీసుకొంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, చేనేత కార్మికుల కోసం మీరు ఇచ్చిన సమాధానంలోనే బేసిక్ ఇన్‌పుట్స్ కోసం సమగ్ర చేనేత అభివృద్ధి పథకం, క్లస్టర్స్, గ్రూప్స్, వర్క్ షెడ్స్ నిర్మాణం కోసం నూలు సబ్సిడీ పథకం, 'మహాత్మా గాంధీ బన్‌కర్ బీమా యోజన' క్రింద 2008 నుండి 2010వ సంవత్సరం వరకు ఏడు కోట్ల 14 లక్షల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వర్క్ షెడ్స్ నిర్మాణం కోసం 2005-06 నుండి రూ.19 కోట్ల 85 లక్షలు. మీరు తమిళనాడు కంటే బ్రహ్మాండంగా పనిచేస్తున్నారని చెపుతున్నారు. తమిళనాడులో మిల్‌గేట్ క్రింద నూలు ధరలకు సబ్సిడీ ఏదైతే తెచ్చారో దీనికి 2010లో రూ.132 కోట్లు తీసుకు వచ్చారు. మీరు ఇచ్చింది కేవలం రూ.15 కోట్లు. రు. 132కోట్లు ఎక్కడ? మీరిచ్చిన రూ.15 కోట్లు ఎక్కడ? మేము బాగా చేస్తున్నామని అనుకొనే మీరే ఆలోచించుకోవాలి. వేరే రాష్ట్రాలకు వచ్చేటటువంటి బెనిఫిట్స్‌ని కూడా మీరు మన రాష్ట్రానికి తీసుకు రాలేకపోతున్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు చాలా భయంకరమైన పరిస్థితుల్లో ఉన్నారు. రెండు వేల మంది చేనేత కార్మికులు ఆకలి చావులతో, ఆత్మహత్యలతో చనిపోయారని ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మీరే చెప్పారు. ఇదే సభలో వీరి విషయంలో చాలాసార్లు పోరాడాం. ఎలక్షన్స్‌కి ముందు మేము చెప్పాము. మీరు మ్యానిఫెస్టోలో కూడా పెట్టుకొన్నారు. బయట మేము ధర్నాలు చేసి సభకి వస్తే మీరు రూ.312 కోట్లు రిలీజ్ చేస్తామని చెప్పారు. గతంలో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ రోశయ్య గారు జి.ఓలు ఇస్తామని కమిట్ అయ్యారు. కానీ, రూ.108 కోట్లకు తగ్గించారు. ఈ రోజు లక్షా, 23వేల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి చేనేత కార్మికులకు రూ.200 కోట్లు ఖర్చు చేస్తామని అంటున్నారు. అది కూడా పెట్టేది మాత్రం ఉండదు. గత మూడు సంవత్సరాలుగా అవే ఫిగర్స్ చూపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ మొత్తం రూ.1200 కోట్లు. వారు చేనేత పరిశ్రమకు రూ.324 కోట్లు ఖర్చు చేస్తున్నారు. గ్లోబలైజేషన్ వల్ల, ప్రైవేటీకరణ వల్ల చేనేత వృత్తులు, కుల వృత్తులు దెబ్బతింటున్నాయి. అందులో చేనేత కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వారు ఈ శాసన సభలో చర్చకు వస్తుందా? మాకు ఏమైనా న్యాయం జరుగుతుందా? మమ్మల్ని ఆదుకొంటారా? అని ఈ శాసనసభ

వైపు చూస్తున్నారు. మీరు చేసింది, మేము చేసిందీ, చెప్పాలంటే చాలా విషయాలు ఉంటాయి. నేను వాటి జోలికి వెళ్లడం లేదు. ఈ శాసన సభ ద్వారా వారికి ఒక హామీ ఇవ్వాలి. ఆత్మహత్యలకు పాల్పడరాదని ఒక ధైర్యాన్ని మనం వారికి ఇవ్వాల్సిన అవసరం ఉంది. మీరు తీసుకొంటున్న చర్యల వల్ల ధైర్యం కాదు, పూర్తిగా నిరాశ, నిస్పృహలు వచ్చే పరిస్థితి ఉంది. దయచేసి ఆలోచించండి. మీరు చాలా సమస్యలను పట్టించుకోవడం లేదు. మీరు ఈ సమస్యను పట్టించుకోకపోతే, వారు చాలా ఇబ్బందుల్లో, ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుంది. వారికి ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదు. నేను వెళ్లి చూసి వచ్చాను. ఈ రోజు నూలు ధరలు, రంగుల ధరలు పెరిగాయి. కానీ వారు తయారు చేసే వస్త్రాల ధరలు మాత్రం పెరగడం లేదు. భయంకరమైన పరిస్థితుల్లో వారున్నారు. మీరు కమిట్ అయిన విధంగా, కనీసం ఆ రూ.312 కోట్లనైనా రిలీజ్ చేయడానికి మీకు వచ్చిన కష్టం ఏమిటి? 'ఆప్కో' పి.డి. అకౌంట్‌లో వేయండి. ఆ డబ్బునైనా ఖర్చు చేయండి. అప్పుడు కొంతపరకైనా న్యాయం జరుగుతుంది.

ఉ.11.10

నేను గవర్నమెంట్‌ను చాలా స్పష్టంగా అడుగుతున్నాను. మీరు యిచ్చిన ప్రత్యేక ప్యాకేజీని మీరు అమలు చేస్తారా లేదా?

డా. పి. శంకర్‌రావు : అధ్యక్షా, ప్యాకేజి విషయంలో గౌరవ సభ్యులకు పెద్దలు చెప్పిన దానికంటే మేము ఎక్కువ ఇంప్లిమెంట్ అయ్యే విధంగా చేస్తాము. అర్హత వున్న 123.23 lakhs లబ్ధిదారులకు what best we can do we will do that. తర్వాత గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నది ఏమంటే ఫ్లోర్ లీడర్సు మీటింగును కన్వీన్స్ చేస్తాం. వారందరి సలహాలను తీసుకుని, we will do the best to them. There is no problem.

MR. DEPUTY SPEAKER: The Minister has already assured that he will call for a Floor Leaders Meeting, wherein you can express all your opinions.

భీమవరంలో పారిశ్రామిక కాలుష్యం

ప్రశ్న. నెం.26 (3758)

శ్రీ పి. రామాంజనేయులు (భీమవరం) – గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) తణుకు, వెంద్రలలోని చక్కెర, డెల్టా పేపర్ మిల్లుల పారిశ్రామిక వ్యర్థాలను యనమదుర్రు డ్రెయిన్ ద్వారా విడుదల చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు ఫ్యాక్టరీలు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను శుద్ధిచేసే బెడ్డను ఏర్పాటు చేయకపోవడం వల్ల భీమవరం, దాని చుట్టుప్రక్కల గల అనేక గ్రామాలలోని పర్యావరణం తీవ్రంగా దెబ్బతిన్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, పర్యావరణ సమతుల్యాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి(శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు) :

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. రామాంజనేయులు : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, ఎ. ప్రశ్నకు అవునండీ, బి. ప్రశ్నకు లేదండీ, సి. ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నారు.

(తెలుగు దేశం పక్షం నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు ప్రశ్నకు సమాధానం పూర్తిగా విన్నారా?

(ప్రతిపక్ష సభ్యులు తెలుగు దేశం పార్టీకి చెందిన వారంతా స్పీకరు గారి పోడియంలోకి వచ్చి ''కాపాడండి,కాపాడండి, చేనేత కార్మికులను కాపాడండి '' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు ఈ అలవాటు చేసుకోవద్దండీ. మీకు ఈ ప్రశ్న కోసం ఎంతో సమయం కేటాయించాము. ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా మీకు సమాధానం వచ్చింది. అయినా మీరు యిలా అడగడం కరెక్టుకాదు. దయచేసి మీరు అర్థం చేసుకోండి.

I have two announcements to make.

ప్రకటనలు

1. ఆర్.ఐ.ఎఫ్.డి. గుర్తింపు కార్డుల జారీ గురించి

I am to announce to the House that all Members are requested to avail the facility of RIFD Identity Cards, as quickly as possible. Photograph facility is made available in this connection, in Committee Hall No.3.

It is also to inform that some Members are yet to utilize this facility that has been provided. I request such Members to kindly acquire new RIFD Identity Cards that are being provided, as quickly as possible.

2. కామన్‌వెల్త్ దినోత్సవ సందర్భంగా మహిళలను సన్మానించడం గురించి

I am to announce to the House that Andhra Pradesh Branch of CPA is felicitating women who have rendered pioneering service to the society as agents of change, on the occasion of Commonwealth Day, which happens to be today (14-03-2011), in Committee Hall No.1 of New Assembly Buildings.

The Hon'ble Chief Minister had consented to be the Chief Guest on the occasion.

I request all the Members to kindly participate in the Commonwealth Day Celebrations, hosted by Andhra Pradesh Legislative Assembly to felicitate women from all walks of life.

All the remaining Questions are deemed to have been answered. (అనుబంధం -1)

MR. DEPUTY SPEAKER: Now, Tea-break for 15 minutes.

(The House then adjourned at 11-14 AM for Tea-Break for 15 minutes)

మ.12.50

(విరామం అనంతరం సభ మధ్యాహ్నం 12.53 గంటలకు పునఃప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(సభ పునఃప్రారంభం కాగానే టిడిపి సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి – చేనేత కార్మికులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి, చేనేత కార్మిలను కష్టాల నుంచి ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేయసాగారు.)

MR.DEPUTY SPEAKER: Now we will take up Demands for Grants.

2011-2012 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)
గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS AND BUILDINGS: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4372,15,80,000/- under Demand No.XI (11) - Roads, Buildings and Ports."

SRI P.SUDERSHAN REDDY, MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 19765,31,69,000/- under Demand No.XXXIII (33) - Major and Medium Irrigation."

SRI D.SRIDHAR BABU,(DEPUTIZING THE HON'BLE MINISTER FOR MINOR IRRIGATION, APSIDC AND GROUND WATER DEVELOPMENT): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2606,87,21,000/- under Demand No.XXXIV(34) - Minor Irrigation."

SRI PONNALA LAXMAIAH (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.4983,30,31,000/- under Demand No.XXXV (35) - Energy."

సభా కార్యక్రమం
కోత తీర్మానాలు

MR.DEPUTY SPEAKER: Demands moved. Cut Motions from 233 to 378 are deemed to have been moved. (అనుబంధం -2)

(INTERRUPTIONS FROM MEMBERS, TDP)

సభాకార్యక్రమం
ప్రశ్న నెం.25 (3780) కొనసాగింపు

What is that you want? దయచేసి మీ స్థానాలకు వెళ్లండి. I will ask the Government to respond. గవర్నమెంటు తరపున వచ్చే సమాధానం వినండి. Please, go back to your seats.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు - చేనేత కార్మికులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి .. అంటూ గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

Please, go back to your seats. I will ask the Minister for Legislative Affairs to respond. ఇదేమిటండీ! I will ask the Minister to respond. దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి.

(అంకెల గారడీ ప్రభుత్వం నశించాలి.. అంటూ పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు.)

ముద్దు కృష్ణమ నాయుడు గారూ, మీరు మీ సభ్యులను వెనక్కి పిలవండి. సీట్లకు వచ్చి కూర్చోమని చెప్పండి. మంత్రి గారు సమాధానం చెబుతారు వినండీ.

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు - చేనేత కార్మికులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి .. అంటూ గట్టిగా పదేపదే నినాదాలు చేశారు.)

విద్యుత్ సమస్యపై ప్రభుత్వం నుంచి స్టేటుమెంటు కోరారు మీరు. ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ సమస్యపై చర్చకు అనుమతి ఇవ్వాలని కోరిన మీరు దానికి సిద్ధంగా వుండాలే గానీ ఈ విధంగా అడ్డుకుంటే ఎలా? విద్యుత్ సమస్యపై మీరు ప్రభుత్వం నుంచి స్టేటుమెంటు కోరారు కదా, Statement is ready.

(చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం నశించాలి అంటూ పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ డి. శ్రీధర్ బాబుః అధ్యక్షా, ముందుగా గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడు గారు ఈ విషయాన్ని తెలియపరచినపుడు గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది. రూ.312కోట్లకు గాను కేవలం రూ.109 కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగిందని గౌరవ ప్రతిపక్ష నాయకులు సభాముఖంగా అడగడం జరిగింది. ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పడం జరిగింది, ఏ సొసైటీలైతే ఎలిజిబుల్‌గా వున్నాయో

ఆ సొసైటీ పరంగా డిమాండ్ ఎక్కడ వస్తుందో, వాటికి సంబంధించి రూ.109 కోట్ల వరకు మాత్రమే పరిమితం చేయకుండా, రూ. 312 కోట్ల వరకు మాత్రమే పరిమితం చేయకుండా ఎంతవరకు అవసరం వుంటుందో అంతవరకు, చేనేత రంగంలో పవర్‌లూమ్స్ వల్ల ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులందరినీ కూడా ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం తప్పకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని గౌరవ ముఖ్యమంత్రి గారు పదేపదే చెప్పడం జరిగింది. ఈ రోజు దీన్ని రాజకీయం చేయొద్దని కోరుతున్నాను. పవర్‌లూమ్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను మనమందరమూ షేర్ చేసుకుంటున్నాం . కామన్ సెంటిమెంటుతో పోతున్నాం . రూ.312 కోట్లు ఇస్తామని మా ప్రభుత్వం చెప్పినప్పటికీ రూ. 109 కోట్లు మాత్రమే రిలీజ్ చేయడం జరిగిందన్నది సత్య దూరమైన విషయం. రూ.109 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఎలిజిబిలిటీ వున్న సొసైటీల నుంచి మాత్రమే రిక్విజిషన్ వచ్చింది, మిగతా సొసైటీల నుంచి డిమాండ్ వచ్చినపుడు తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గౌరవ చేనేత శాఖా మంత్రి గారు కూడా చెప్పారు. సొసైటీల పరంగా, వాళ్ల నుంచి వచ్చిన డిమాండ్ పరంగా ఆ సొసైలన్నింటినీ కూడా ఆదుకుంటాం . ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులు, పవర్‌లూమ్స్ కార్మికుల విషయంలో ఎప్పుడూ కూడా వెనక్కిపోకుండా, వాళ్లందరినీ ఆదుకునే ప్రయత్నం చేస్తామని పదేపదే చెబుతున్నా ఈ విధంగా చేయడం సబబు కాదు. గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను, మిగతా ఎజెండా వుంది, ఆ ఎజెండా తీసుకుని ప్రజా సమస్యలపై చర్చిద్దామని చెబుతున్నారు. ఆ సమస్యలన్నింటినీ కూడా డిమాండ్ రూపంలో రావడానికి అస్కారం వుంటుంది కాబట్టి గౌరవ సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

మ.1.00

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: విద్యుత్ సరఫరాపై రాష్ట్రంలోని పరిస్థితులపై స్టేట్‌మెంట్ కావాలని మీరే కోరారు. ప్రభుత్వం అంగీకరించి స్టేట్‌మెంట్ సిద్ధం చేసిన తరువాత ఈ విధంగా సభను స్తంభింప చేయడం సబబు కాదు. ప్రశ్నోత్తరాలలో మీకిచ్చిన సమయాన్ని ఉపయోగించుకున్నారు. అదనంగా మీ నాయకుడికి సమయం ఇచ్చాను. You don't want the Statement? You don't want to debate on the Statement? చెప్పండి మీకు స్టేట్‌మెంట్ వద్దా? If you don't want, we will go on with the other business of the House.

(అప్పటికే పోడియం వద్ద ఉన్న కొంతమంది తెలుగుదేశం శాసన సభ్యులు చేనేత కార్మికులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

This is not correct. The House has to run as per certain procedures and established conventions. We cannot run the House like this. స్టేట్‌మెంట్ పైన చర్చించడానికి, క్లారిఫికేషన్స్ అడగడానికి మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. The Statement is placed in the House. I request Muddukrishnama Naidu Garu to please call back your Members. మీ వాయిస్ చాలా ఎక్కువ ఉంది. దాన్ని గురించి దాదాపు రెండున్నర గంటలు చర్చించాము. ప్రశ్నోత్తరాలలో అనేక సప్లిమెంటరీస్ ఇచ్చాను. విద్యుత్ సరఫరాపై మాట్లాడదలచుకోకపోతే we can adjourn the House. దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. Please go back to your seats.

(ఈ దశలో శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు మైకు ఇవ్వమని అడగసాగారు.)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః ముద్దుకృష్ణమనాయుడు గారూ లేదు సర్ కూర్చోండి. Please call back your Members. I request the Members to please go back to their seats.

(SLOGANS CONTINUED)

ఖచ్చితంగా you are forcing me to adjourn the House. మీకు సమయం కేటాయించాను. మీరడగవలసిన సప్లిమెంటరీస్ అన్నీ అడిగారు. మీ నాయకులు మాట్లాడారు. అయినా మీకు సంతోషం లేకపోతే ఎలా?

(అప్పటికే పోడియం వద్ద ఉన్న కొంతమంది తెలుగుదేశం సభ్యులు చేనేత కార్మికులను ఆదుకోవాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

అలా ఎందుకండీ. క్వశ్చన్ అవర్ ఈజ్ క్వశ్చన్ అవర్. దానిలో ఉపయోగించుకోవలసిన సమయాన్ని మీరు ఉపయోగించుకోవాలి. దయచేసి మీరు కూర్చోండి. ఈ విధంగా పట్టుబడితే I will have to adjourn the House. ఈ విధంగా పట్టుబడితే nothing that I can do.

(అప్పటికే పోడియం వద్ద ఉన్న కొంతమంది తెలుగుదేశం సభ్యులు చేనేత కార్మికులను ఆదుకోలేని ప్రభుత్వం నశించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

అన్ని విధాలుగా సమయం ఇచ్చి మీరు చర్చించడానికి అవకాశం కల్పిస్తుంటే మీరు ఉపయోగించుకోవడం లేదు. సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. డిమాండ్సుపై మాట్లాడండి.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 1.05 p.m.)

మ.1.40

(The House Re-assembled at 1.44 PM with the Hon'ble Deputy Speaker in the Chair)

సభాకార్యక్రమం
ప్రశ్న నెం.25 (3780) కొనసాగింపు

(సభ ప్రారంభంకాగానే తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి "ఆగని నేతన్నల ఆత్మహత్యలు" అనే ప్లకార్డులను ప్రదర్శించసాగారు)

MR. DEPUTY SPEAKER: This is not fair. చాలా సమయాన్ని నేను దాని గురించి కేటాయించాను. ప్రశ్నోత్తరాల సమయంలో అనేక సప్లిమెంటరీస్ అడిగారు, ప్రభుత్వం నుండి సమాధానం వచ్చింది. అయినా కూడా సభను ఈ విధంగా అడ్డుకోవడం ఏ మాత్రం కరెక్ట్ కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దనే ఉండి సభకు అంతయారం కలిగించసాగారు)

ఒక్క నిమిషం వినండి. Yes, Minister for Finance .....

("ఆదుకోవాలి, ఆదుకోవాలి, చేనేత కార్మికులను ఆదుకోవాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

మీరు వినకుండానే ప్రసంగాలంటే ఎట్లా? మంత్రి గారు చెప్పేది వినండి.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, చేనేత కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధి ఉందని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేనేత పరిశ్రమని తిరిగి గాడిలోకి పెట్టాలని ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన ఈ చేనేత పరిశ్రమకు సంబంధించిన మొదటి ప్రశ్న వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రి గారు అనేక మంది సభ్యులు మాట్లాడినప్పుడు ప్రతి విషయానికి సమాధానం చెప్పడం జరిగింది. ప్రభుత్వం తీసుకున్న చర్యలు, తీసుకోబోయే చర్యల గురించి చెప్పడం జరిగింది. కాని, ఇవ్వాళ ఎలా ఉందంటే, ఆ సమయంలో ఆ ప్రశ్న వచ్చినప్పుడు మాత్రం ప్రధాన ప్రతిపక్షానికి సంబంధించిన ప్రతిపక్ష నాయకులు హౌస్‌లో లేరు అధ్యక్షా. మేము హౌస్‌లో లేము కాబట్టి మళ్లీ మేము ఎప్పుడైతే సభలోకి వస్తామో అప్పుడు ఈ సమస్యపై మళ్లీ చర్చించాలి అనే విధంగా ఒంటెద్దు పోకడకు పోవడం సరైనది కాదు. అనేక ప్రశ్నలపై ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పడం, అలాగే డిమాండ్స్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. ప్రధానమైన డిమాండ్స్ మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజల అవసరాలకు సంబంధించిన ఈ డిమాండ్ల

మీద చర్చ జరగవలసిన సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం సరైనది కాదని నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. లిస్టెట్ ఎజెండా ప్రకారం సభను కొనసాగించాలని, అదే విధంగా డిమాండ్ల మీద ప్రధానంగా ఈ రోజు చర్చ జరగవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. డిమాండ్ల మీద చర్చ జరగకుండా మొదటి డిమాండ్లే గిలిటన్ అయ్యే పరిస్థితి రావడం సరైనది కాదు. ఈ రాష్ట్ర ప్రగతికి అవరోధం వస్తుంది. ఈ సమస్య పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. అన్ని విషయాలపై గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రి గారు సమాధానాలు చెప్పారు. మేము ఎప్పుడు సభలోకి వస్తే అప్పుడు మళ్లీ ఈ సమస్యను లేవనెత్తుతాము, మీరు జవాబు చెప్పాలి అనే ఒంటెద్దు పోకడ సరైనది కాదని గౌరవ సభ్యులను కోరుతూ ఈ సభను సజావుగా కొనసాగించాలని తమరిని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మీరు ఒక స్కీమ్ గురించి మాట్లాడుతున్నారు. అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సమాధానం వచ్చింది కదా. వాళ్లు అడిగిన డౌట్స్ పైన ఇంకేమైనా క్లియర్ చేయవలసి ఉందా మినిస్టర్ గారూ?

(అంతరాయం)

మీ ప్రశ్నకు మినిస్టర్ గారు పూర్తి స్థాయిలో సమాధానమిచ్చారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు అడిగిన దాన్ని గురించి సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా సమాధానం చెప్పారు. మీరు పోడియం దగ్గరకు వచ్చి ఈ విధంగా అప్సెట్ చేస్తే ఎట్లా?

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దనే ఉండి " మూడు వందల కోట్ల రూపాయలకు మూడు నామాలు పెట్టిన ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు చేయసాగారు)

Please don't make it a habit. వెళ్లండి మీరు. మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చొని నిరసన తెలపండి కావాలంటే. క్వశ్చన్ అవర్‌లో మనం చాలా సమయాన్ని కేటాయించుకున్నాము. రెండు ప్రశ్నలు, చేనేత కార్మికులకు సంబంధించిన సబ్సిడీలపైన, రుణాల పైన చర్చించుకున్నాము. ఎట్లా అండి ?

(' చేనేత కార్మికులను ఆదుకోవాలి' అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు నినాదాలు చేయసాగారు)

హౌస్‌ను ఈ విధంగా అప్సెట్ చేయడం వల్ల ఉపయోగం లేదు కదా. దయచేసి I request the Members to please go back to their seats. మీరు అడిగిన ప్రశ్నలన్నింటికీ ప్రభుత్వం నుండి సమాధానం వచ్చింది. మనం సుదీర్ఘంగా చర్చించుకున్నాము. ఇంకా సూచనలేమైనా ఉంటే ఇవ్వమని కోరారు. మీరు మాట్లాడి చర్చించండి. ఆయనకు సూచనలు ఇవ్వండి. ఇప్పుడు మీరు అడిగన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి సంబంధించి విద్యుత్ సరఫరా ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది.

మ.1.50

మీరు అవకాశాన్ని ఉపయోగించుకోండి. మీ వాయిదా తీర్మానంపైనే కదా మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధమయ్యారు.

(అంతరాయం)

You can't take the time of the House like this. This is very unfair.

(చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దనే ఉండి నినాదాలు చేయసాగారు)

ఏమి డౌట్స్ ఉన్నాయండీ మీకు?

(శ్రీ పి.కేశవ్ పోడియం వద్దనే ఉండి "మీరు మైక్ ఇస్తే చెబుతాం" అని అన్నారు)

(అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పోడియం వద్దనే నిలబడి) : తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలో ఎక్కువ ఇస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మీకు సమయం ఇచ్చినపుడు ప్రతిపక్ష నాయకులు ఇవన్నీ మాట్లాడిన తరవాత మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు కదా!

(అంతరాయం)

ఈ విధంగా సభను అడ్డుకొంటే ఎట్లా?

(శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌చే అంతరాయం)

Your voice is very loud. Please don't come to the podium and make slogans like that.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: (పోడియం వద్దనే నిలబడి) 33 మంది లోక్‌సభ సభ్యులు, కేంద్ర ప్రభుత్వంలో మంత్రులు ఉండి కూడా.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: రెండు ప్రశ్నలపైన అనేక సప్లిమెంటరీలు అడిగి ప్రభుత్వం నుంచి సమాధానం తెప్పించుకున్నాం. ఇంకా మీరు సంతృప్తి చెందకపోతే ఎట్లా?

(చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దనే ఉండి నినాదాలు చేయసాగారు)

Please go back to your seats.

(అంతరాయం)

The House is adjourned to meet again 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 1-54 PM to meet again at 9-00 AM on Tuesday, the 15th day of March 2011)